www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

ఆదివారం | 21-12-2025 | సంపుటి: 15 | సంచిక: 184 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగాని సుగ్రీవుడు, 9441284503



# మత విద్వేషాలకు చోటు లేదు: సీఎం రేవంత్

ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు..

కర్ణాటక తరహాలో ప్రత్యేక చట్టం

అన్ని మతాలకు సమాన గౌరవమే ప్రభుత్వ విధానం

సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెడతాం

హైదరాబాద్, డిసెంబరు 20:తెలంగాణలో మత విద్వేషాలకు ఎలాంటి స్థానం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలన్నారు. మత ప్రాతిపదికన ద్వేష ప్రసంగాలు, దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇతర మతాలను కించపరిస్తే శిక్షించేలా కర్ణాటక తరహాలో ప్రత్యేక చట్టాన్ని శాసనసభలో తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే ఉన్న చట్టాలను మరింత కఠినంగా సవరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడమే ప్రజా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. శనివారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అని, ద్వేషాన్ని కాదు ప్రేమను పంచాలని ఏసు క్రీస్తు బోధనలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. అదే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి అని అన్నారు. మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదని, అది వారి హక్కు అని సీఎం స్పష్టం చేశారు. క్రైస్తవులు, ముస్లింలు ఎదుర్కొంటున్న స్మశానవాటికల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిసెంబరు నెల తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎన్ని అడ్డంకులు వచ్చినా

(మిగతా 2వ పేజీలో)

# ఆధునికత ఆధ్యాత్మికతల సమ్మేళనమే మన బలం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము




హైదరాబాద్: ఆధునికతతో పాటు ఆధ్యాత్మికత సమన్వయమే భారత నాగరికతకు అతిపెద్ద బలమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో నిర్వహించిన 'భారతదేశ శాశ్వత జ్ఞానం: శాంతి, ప్రగతికి మార్గాలు' అంశంపై జరిగిన సదస్సులో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం వేగంగా మారుతున్నదని, ఆ మార్పులతో పాటు మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక సంఘర్షణలు, పర్యావరణ అసమతుల్యత, మానవీయ విలువల క్షీణత వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కేవలం భౌతిక అభివృద్ధి మాత్రమే మనిషికి నిజమైన సంతోషం, శాంతిని అందించలేదని, అంతర్గత స్థిరత్వం, భావోద్వేగ మేధస్సు, విలువలతో కూడిన జీవన విధానం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. సత్యం, అహింస, శాంతియుత సహజీవనం వంటి సందేశాలను భారతీయ పురాతన ఋషి సంప్రదాయం ప్రపంచానికి అందించిందని

(మిగతా 2వ పేజీలో)

# ఉపాధిహామీపై పోరుబాట



మోదీ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి కాంగ్రెస్ పిలుపు

ఎంజీఎన్ఆర్ఈజీఏను బుల్డోజ్ చేశారని సోనియా గాంధీ ఆరోపణ

కొత్త చట్టంతో పేదల ఉపాధి హక్కుకు ముప్పు

11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలే కొనసాగుతున్నాయన్న విమర్శ

మరోసారి మహా ఉద్యమానికి సిద్ధం



## హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు

కొత్త సంవత్సరం వస్తున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు

330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

## చలి పంజాకు విలవిల్లాడుతున్న తెలంగాణ



రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు

సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 4.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు

ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ 5 డిగ్రీల సమీపంలో ఉష్ణోగ్రతలు

ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత అధికం

అనేక ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఉష్ణోగ్రత

# ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి బీఆర్ఎస్

రేవంత్ ప్రభుత్వంపై పోరుకు సిద్ధం: కేటీఆర్

బహిరంగ సభలతో ప్రజా ఉద్యమానికి శ్రీకారం

కాంగ్రెస్,బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపణ

స్థానిక ఎన్నికల తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమం


రైతు సమస్యలు, యూరియా కొరతపై ప్రభుత్వంపై విమర్శలు

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభంలో పొందిన ప్రజా మద్దతు దశ ముగిసిందని, పాలనలో స్పష్టమైన వైఫల్యాలు బయటపడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ఈ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరగనున్న పార్టీ కీలక సమావేశంలో బహిరంగ సభల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్‌డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ఆరోపిస్తూ, రేవంత్‌రెడ్డి ఒక కాలు కాంగ్రెస్‌లో, మరో కాలు బీజేపీలో పెట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తన నివాసాన్ని ఓ బీజేపీ ఎంపీ పునర్నిర్మించాడని, బీజేపీ నేతల కార్యక్రమాల్లో సీఎం పాల్గొనడంపై ప్రశ్నలు లేవనెత్తారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని, మున్సిపల్ ఎన్నికలకే మొగ్గు చూపే పరిస్థితి కనిపిస్తోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో



మున్సిపాలిటీల విలీనం అశాస్త్రీయంగా జరిగిందని, జీహెచ్ఎంసీని విభజించాలన్న ఆలోచన ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంతో సాధించిన రాష్ట్రంలో ఇలాంటి ప్రయోగాలు ఫలించవని

(మిగతా 2వ పేజీలో)



# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీదే విజయం: ప్రధాని మోదీ ధీమా

తృణమూల్ పాలనపై తీవ్ర విమర్శలు

బిహార్ ఫలితాలు బెంగాల్‌లోనూ పునరావృతం అవుతాయన్న అంచనా

డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని పిలుపు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి రాజకీయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శించారు. బెంగాల్‌లో ప్రస్తుతం మహా జంగిల్‌రాజ్ కొనసాగుతోందని, అరాచక పాలన ప్రజలను బాధిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితికి త్వరలోనే ముగింపు పలుకుతామని, బెంగాల్‌లో బీజేపీ జెండా ఎగురవేయబోతున్నామని స్పష్టం చేశారు. నాడియా జిల్లా తాహెర్‌పూర్‌లో నిర్వహించిన 'పరివర్తన్ సంకల్ప సభ'లో కోల్‌కతా నుంచి వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని, గతంలో బిహార్‌లో ఉన్న ఆటవిక రాజ్యమే ఇప్పుడు బెంగాల్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని, అదే ఫలితం బెంగాల్‌లోనూ పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గంగా నది బిహార్ నుంచి బెంగాల్‌లోకి ప్రవహిస్తున్నట్టే, రాజకీయ మార్పు కూడా అక్కడికి చేరుతుందని చెప్పారు. రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందాలంటే తృణమూల్ కాంగ్రెస్ పాలనకు చెక్ పెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. కట్ మనీ, కమీషన్ల సంస్కృతితో ప్రజలు విసిగిపోయారని, అవినీతి, బుజ్జగింపు రాజకీయాల వల్ల అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు. "బతికి ఉండాలంటే బీజేపీ రావాలి" అన్న నినాదం బెంగాల్‌లో మార్మోగుతోందని మోదీ అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. చొరబాటుదారుల అంశంపై కూడా ప్రధాని

(మిగతా 2వ పేజీలో)

# ఉపాధి హామీపై పోరుబాట

**మోదీ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి కాంగ్రెస్ పిలుపు**

**ఎంజీఎన్ఆర్ఈజీఏను బుల్డోజ్ చేశారని సోనియా గాంధీ ఆరోపణ**

**కొత్త చట్టంతో పేదల ఉపాధి హక్కుకు ముప్పు**

**11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలే కొనసాగుతున్నాయన్న విమర్శ**

**మరోసారి మహా ఉద్యమానికి సిద్ధం**



న్యూఢిల్లీ: పేద కూలీలకు ఉపాధి హక్కు కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం బుల్డోజ్ చేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పక్కనపెట్టి కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టంతో గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు. శనివారం విడుదల చేసిన వీడియో సందేశంలో సోనియా గాంధీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉద్యమంలోకి దిగాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, గ్రామీణ పేదల ప్రయోజనాలను వ్యవస్థాగతంగా దెబ్బతీస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు, కూలీలు, భూమిలేని పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం పార్లమెంట్‌లో ఏకాభిప్రాయంతో ఆమోదం పొందిందని సోనియా గుర్తుచేశారు. ఆ చట్టం గ్రామీణ భారతంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిందని, నిరుపేదలు, అణగారిన వర్గాలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల నుంచి వలసలను గణనీయంగా తగ్గించిందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నీరుగార్చడం, గాంధీజీ పేరును తొలగించడం తీవ్ర విచారకరమని సోనియా గాంధీ అన్నారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, పార్లమెంటులో సమగ్ర చర్చ జరపకుండా, ప్రతిపక్షాన్ని విశ్వాసంలోకి తీసుకోకుండా పథకంలో మార్పులు చేశారని మోదీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కొత్త చట్టంతో ఉపాధి హామీ పథక లక్ష్యమే బలహీనపడుతోందని ఆమె విమర్శించారు. ఎవరికి, ఎప్పుడు, ఎలా ఉపాధి కల్పించాలన్న నిర్ణయం ఇక గ్రామ స్థాయిలో కాకుండా ఢిల్లీలోని ప్రభుత్వమే తీసుకునే పరిస్థితి ఏర్పడుతోందని సోనియా గాంధీ అన్నారు. ఇది పేదల హక్కులపై నేరుగా దాడి చేయడమేనని అభివర్ణించారు. నిరుపేదలకు ఉపాధి హక్కు కల్పించాలన్న డిమాండ్‌తో 20 ఏళ్ల క్రితం ఉద్యమించానని, అదే నిబద్ధతతో మరోసారి మహా ఉద్యమానికి సిద్ధంగా ఉన్నానని సోనియా గాంధీ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఈ అంశం రాజకీయంగా మరింత వేడెక్కింది.



## సజ్జనార్ సంచలన నిర్ణయం... టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాకిచ్చిన సీపీ

**ఒకేసారి 80 మంది సిబ్బందిని బదిలీ చేసిన హైదరాబాద్ సీపీ**

**కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంకు అధికారుల అటాచ్**

కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో పాతుకుపోయిన అధికారులుహైదరాబాద్ నగర సీపీ వీ.సీ. సజ్జనార్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాక్ ఇచ్చారు. ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులపై అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఒక్కసారిగా 80 మంది సిబ్బందిని బదిలీ చేశారు. కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంక్ అధికారులను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్ ప్రక్షాళన కోసమే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో అధికారులు బదిలీలు లేకుండా ఉన్నారు. ఇటీవలి కాలంలో టాస్క్‌ఫోర్స్ అధికారులపై అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఒక నిందితుడిని తప్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో సీపీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.




## త్వరలో బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ

తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ కసరత్తు ప్రారంభమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనకు తెలంగాణ ఆర్థిక శాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరింది. జనవరి 3వ తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన ప్రతిపాదనలు కూడా పంపాలని కోరింది. అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు అందిన తర్వాత, శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ. 1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయి. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని భావిస్తున్నారు.

# సంసారంలోని కీచులాటలు క్రూరత్వం కిందికిరావు: సుప్రీంకోర్టు

**భర్త డబ్బుకు లెక్కలడగడం క్రూరత్వం కాదన్న సుప్రీంకోర్టు**

**ఎన్నారై భర్త, అతడి కుటుంబంపై భార్య పెట్టిన గృహ హింస కేసు కొట్టివేత**

**సంసారంలో జరిగే సాధారణ గొడవలను 498 కింద చూడలేమన్న ధర్మాసనం**



భార్యకు డబ్బులిచ్చి, ఆపై ఆ డబ్బుకు లెక్కలు అడగడం క్రూరత్వం కిందకు రాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అతడి కుటుంబ సభ్యులపై భార్య పెట్టిన గృహ హింస కేసును కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. సంసారంలో జరిగే సాధారణ గొడవలను, కీచులాటలను ఐపీసీ సెక్షన్ 498ఏ కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న దంపతులకు 2016లో వివాహమైంది. వీరికి ఒక బాబు కూడా ఉన్నాడు. 2019లో ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో భార్య తన కొడుకుతో కలిసి హైదరాబాద్‌లోని పుట్టింటికి తిరిగి వచ్చారు. దాంపత్య హక్కుల పునరుద్ధరణ కోసం భర్త 2022లో నోటీసులు పంపగా, ఆ వెంటనే భార్య హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌లో భర్త, అతడి కుటుంబంపై గృహ హింస, వరకట్న వేధింపుల కింద ఫిర్యాదు చేశారు. కుటుంబ ఖర్చుల కోసం డబ్బిచ్చిన ప్రతీసారీ భర్త లెక్కలు అడుగుతున్నారని, తనను, బిడ్డను ఆర్థికంగా పట్టించుకోకుండా ఇండియాలోని తన తల్లిదండ్రులకు మాత్రం లక్షల్లో డబ్బు పంపుతున్నారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. గర్భవతిగా ఉన్నప్పుడు సరిగా చూసుకోలేదని, ప్రసవం తర్వాత బరువు తగ్గాలని వేధించారని కూడా ఆమె పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పరిశీలించిన ధర్మాసనం ఇవి సంసారంలో జరిగే సాధారణ వివాదాలు మాత్రమేనని అభిప్రాయపడింది. భర్త తన తల్లిదండ్రులకు డబ్బు పంపడాన్ని తప్పుబట్టలేమని, ఖర్చులకు లెక్కలడగడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. బరువు తగ్గమని చెప్పడం వంటివి వ్యక్తిగత గుణాన్ని సూచిస్తాయి తప్ప, సెక్షన్ 498ఏ కింద నేరం కాదని పేర్కొంది. ఈ కేసులో తొలుత తెలంగాణ హైకోర్టు భర్త పిటిషన్‌ను తిరస్కరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భార్య చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని పేర్కొంటూ సర్వోన్నత న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసింది.

# పౌల్ట్రీ చరిత్రలోనే తొలిసారి.. కొండెక్కిన కోడిగుడ్డు ధర!

**రికార్డు స్థాయికి చేరిన కోడిగుడ్డు ధరలు**

**రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8**

**ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం**

**మరో 2 నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం**



సామాన్యుడి పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలల క్రితం రిటైల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ. 6 వరకు పలికిన ఒక్కో గుడ్డు ధర, ప్రస్తుతం రూ.8కి చేరింది. హోల్‌సేల్ మార్కెట్లోనే గుడ్డు ధర రూ.7.30 పైగా పలుకుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు 30 గుడ్లు ఉన్న ట్రే ధర రూ.160 నుంచి రూ.170 మధ్య ఉండగా, ఇప్పుడు హోల్‌సేల్‌లోనే రూ.210 నుంచి రూ.220కి పెరిగింది. మరోవైపు, నాటు కోడిగుడ్డు ధర ఒక్కొక్కటి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడమే ఈ ఆకస్మిక పెరుగుదలకు ప్రధాన కారణంగా పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8 కోట్ల గుడ్ల ఉత్పత్తి జరిగేది. అయితే, కోళ్లకు అవసరమైన దాణా, మక్కలు, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది రైతులు ఫారాల నిర్వహణను నిలిపివేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. "ప్రస్తుతం హోల్‌సేల్‌లో రూ.7.30, రిటైల్‌లో రూ.8 పలుకుతున్న ధర పౌల్ట్రీ చరిత్రలోనే ఆల్ టైమ్ గరిష్ఠం. మరో రెండు నెలల పాటు ఇదే ధర కొనసాగే అవకాశం ఉంది" అని కోడిగుడ్ల వ్యాపారి ఒకరు తెలిపారు. ఉత్పత్తి సాధారణ స్థాయికి వచ్చే వరకు ధరలు తగ్గే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## చలి పంజాకు విలవిల్లాడుతున్న తెలంగాణ

తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. పలు జిల్లాలు చలి పులి పంజాకు చిక్కి విలవిలలాడుతున్నాయి. శనివారం ఉదయం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యంత తక్కువ ఉష్ణోగ్రత కావడం గమనార్హం. గత పదిహేను రోజులుగా ఈ ప్రాంతంలో చలి తీవ్రత అధికంగా ఉంది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సిర్పూర్(యు) మండలంలో 4.8 డిగ్రీలు, తిర్యాణి మండలం గిన్నెధరిలో 5.1 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టి)లో 5.9 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సుమారు 60 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి. ఇక నిజామాబాద్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ చలి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 8.2 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా గాంధారిలో 7.4 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలో 8.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి బీఆర్ఎస్

స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి పేరుతో పార్టీలు మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉంటే ప్రభుత్వం ముందుకు రావాలని సవాల్ విసిరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇదిలా ఉండగా, రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకే ప్రభుత్వం మొబైల్ యాప్ విధానాన్ని తెస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలు పక్కనబెట్టడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని చూపుతోందన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులపై పూర్తిస్థాయి అధికారం సర్పంచులు, పాలక మండలికే ఉంటుందని పేర్కొన్న కేటీఆర్, ప్రజా అవసరాలకే నిధులు ఖర్చు చేయాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలకు చోటు లేదు: సీఎం రేవంత్

వెనక్కి తగ్గబోమని రేవంత్‌రెడ్డి తెలిపారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ అమలు చేస్తున్నామని వివరించారు. "తెలంగాణ రైజింగ్2047 విజన్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. సంక్షేమంలో, అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని సీఎం అన్నారు.

## ఆధునికత ఆధ్యాత్మికతల సమ్మేళనమే మన బలం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

రాష్ట్రపతి గుర్తు చేశారు. 'వసుధైక కుటుంబం' అనే భావన ప్రపంచమంతటినీ ఒకే కుటుంబంగా భావించే దృక్పథమని, నేటి ప్రపంచంలో శాంతి సాధనకు ఇది అత్యంత అవసరమని ఆమె వ్యాఖ్యానించారు. సామాజిక ఐక్యతకు, జాతీయ ప్రగతికి ఆధ్యాత్మికత ఒక బలమైన పునాదిగా పనిచేస్తుందని తెలిపారు. వ్యక్తి మానసిక స్థిరత్వం, నైతిక విలువలు, ఆత్మ నియంత్రణను పెంపొందించుకున్నప్పుడు వారి ప్రవర్తన సమాజంలో క్రమశిక్షణ, సహనం, సహకారాన్ని పెంపొందిస్తుందని రాష్ట్రపతి అన్నారు. దశాబ్దాలుగా బ్రహ్మకుమారీస్ సంస్థ భారతీయ విలువలను వివిధ దేశాలకు విస్తరింపజేస్తూ ప్రజల్లో శాంతి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె ప్రశంసించారు. ఈ సంస్థ సేవల ద్వారా సమాజంలోని నైతిక, భావోద్వేగ నిర్మాణం మరింత బలపడుతోందని పేర్కొన్నారు.

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించినవారికి తృణమూల్ కాంగ్రెస్ అండగా నిలుస్తోందని, వారిని కాపాడేందుకే ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. దేశ భద్రత కోసమే చొరబాటుదారులను గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో మతపరమైన వేధింపులకు గురై భారత్‌కు వచ్చిన వారికి సీఏఏ ద్వారా పౌరసత్వం కల్పించాలన్నది తమ సంకల్పమని ప్రధాని తెలిపారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, బాధితులను బెదిరించే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. భారీ పొగమంచు కారణంగా తాహెర్‌పూర్‌లో దిగలేకపోయిన ప్రధాని హెలికాప్టర్ కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. దీంతో మోదీ అక్కడి నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. ఇదే సభకు వెళ్తుండగా జరిగిన రైలు ప్రమాదంలో ముగ్గురు బీజేపీ కార్యకర్తలు మృతిచెందడంపై ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.

## హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు

**330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం**

వరంగల్, మియాపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆరుగురి అరెస్టుహైదరాబాద్ నగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురిని ఈగల్ టీమ్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో ప్రతి సంవత్సరం కొత్త సంవత్సర వేడుకల సమయంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతుండటం ఆనవాయతీగా వస్తోంది. మత్తు పదార్థాల వ్యాపారంలో 80 నుంచి 90 శాతం డిసెంబర్ – జనవరి మధ్య జరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసిన పోలీసులు, వారి నుంచి 330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో ముగ్గురు గంజాయి సరఫరాదారులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 80 గ్రాములు, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య గంజాయిని సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# సంపాదకీయం

## జీ రామ్ జీ మహాత్ముని రెండో హత్య

మహాత్మాగాంధీని 1948, జనవరి 30న హత్య చేశారు. ఆ దురాగతానికి పాల్పడిన హంతకుడిని తన భావజాలమూ, ప్రచారమూ పురిగొల్పాయన్న ఆరోపణను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తీవ్రంగా తిరస్కరించింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తమ కార్యకలాపాలపై విధించిన నిషేధం పూర్తిగా న్యాయ విరుద్ధమని సంఘ్ వాదించింది. ఆరెస్సెస్ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. అయితే 'సంఘ్'కు, దాని ఆశీస్సులతో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీకి ఒక ప్రశ్నను సంధిద్దాం: అపూర్వ సామాజిక%–%ఆర్థిక కార్యక్రమం అయిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' పేరు నుంచి మహాత్మాగాంధీని ఎందుకు తొలగించారు?

జాతిపిత మహాత్మాగాంధీ పేరిట ప్రారంభించిన 'మహాత్మాగాంధీ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్' (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్) పార్లమెంటు చట్టం ఆధారంగా ఉనికిలోకి వచ్చింది. ఆ 'ఉపాధి హామీ' చట్టాన్ని, పథకాన్ని రద్దుచేసేందుకై ప్రభుత్వం ఒక బిల్లు (నెంబర్ 197/2025)ను ప్రవేశపెట్టింది (గురువారం నాడు లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది). ఆ బిల్లులోని సెక్షన్ 37(1) ఇలా ఉన్నది: 'సెక్షన్ 10లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్ ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%–%2005 సమస్త నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు, పథకాలు, ఉత్తర్వులు, మార్గదర్శక సూత్రాలు రద్దవుతాయి.' ఆ బిల్లు ఇంకా ఇలా పేర్కొంది: 'సెక్షన్ 8(1)కు అనుగుణంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఒక ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కుటుంబానికీ 125 రోజులపాటు వేతన ఆధార ఉపాధికి హామీనిచ్చే ఒక పథకాన్ని రూపొందించాలిబీ బిల్లు మొదటి షెడ్యూలులో నిర్దిష్టంగా పేర్కొన్న అంశాలను అనుసరించాలి. ఆ షెడ్యూలులోని మొదటి అంశం%–% చట్టంలోని సెక్షన్ 8 కింద అన్ని రాష్ట్రాలు నోటిఫై చేసే పథకం పేరు ఇలా ఉండి తీరాలి: "వికసిత్ భారత్%–% గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్): వీబీ%–% జీ రామ్ జీ స్కీమ్". చట్టం పేరు సంక్లిష్టంగా ఉన్నది. హిందీయేతర భాషల వారికి అర్థంకాని విధంగా కూడా ఉన్నది. అటువంటి భారత పౌరులను అవమానించడమో లేదా నిరాదరించడమో కాదా అది?

ఏడాదికి 100 రోజుల పాటు ఉపాధి కల్పించే లక్ష్యంతో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరిచిన ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతంలో 12 కోట్ల కుటుంబాల మనుగడకు జీవనాడిగా వర్ధిల్లింది. ఏ రోజూ ఆకలి మంటలతో, రేపటి రోజుపై నిరాశా నిస్పృహలతో నిద్రకు ఉపక్రమించాల్సిన అగత్యాన్ని కోట్లాది కుటుంబాలకు ఆ ఉపాధి హామీ తొలగించింది. అది పేదలను ఉద్ధరించింది. నిరుపేదలను ఆదుకున్నది. ముఖ్యంగా క్రమబద్ధమైన ఆదాయం లేని మహిళలు, వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించింది. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది. కుటుంబంలోనూ, సమాజంలోనూ వారికొక సాధికారత కల్పించింది. తమ అమ్మమ్మలు, నాన్నమ్మలు ఊహించలేని ఆర్థిక సాధికారత ఈ తరం గ్రామీణ మహిళలకు సమకూరడంలో ఉపాధి హామీ పథకం పాత్ర విస్మరించలేనిది. పేదలు, నిరుపేదలు కించిత్ నిశ్చింతగా బతికేలా చేసింది. మోదీ సర్కార్ సంకల్పించిన చట్టం కోట్లాది కుటుంబాలకు ఈ ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను క్రూరంగా కాలరాసింది. యూపీఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్ (2004–05) ప్రసంగంలో నేను ఇలా చెప్పాను: 'బడ్జెట్ సమస్త కేటాయింపుల మొదటి లబ్ధిదారులు పేదలే కావాలనేది మా అభిమతం. ఆ సంకల్పంతోనే జాతీయ ఉపాధి హామీ చట్టం అమలుకు చురుగ్గా చర్యలు చేపడుతున్నాం. పేద కుటుంబాలలో శారీరక శ్రమ చేయగల ప్రతి వ్యక్తికీ ఏడాదికి 100 రోజులపాటు తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు హామీ పడడమే మా లక్ష్యం...' 'జీవనోపాధి భద్రతకు హామీ' అనేది ఆ చట్టం ఆత్మ. దాని ప్రధాన లక్షణాలు: ఉపాధి హామీ పథకం సార్వజనీనమైనది. డిమాండ్ ఆధారితమైనది. ఏడాది పొడుగునా అది అమలవుతూనే ఉంటుందిబీ ఉపాధి హామీ లబ్ధిదారుల వేతనాలు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందిబీ ఈ పథకం అమలుకు అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం సమకూరుస్తుంది. పనులకు అవసరమైన సామగ్రి వ్యయంలో 25 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందిబీ ఉపాధి కల్పనకు తిరస్కృతుడైన వ్యక్తి నిరుద్యోగ భృతికి అర్హుడుబీ భవిష్యత్తులో మహిళా శ్రామికులకు మరింత ప్రయోజనకరంగా ఈ పథకాన్ని అమలుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్పించిన కొత్త చట్టమూ, పథకమూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు అన్నిటినీ ధ్వంసం చేసింది. కొత్త చట్టం ప్రకారం, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవాలి.

**-ఎడిటర్**

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు శిక్ష

సంచలనాలకు కేంద్రబిందువైన పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రిక్ –ఇ– ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు ఊహించని షాక్ తగిలింది. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అతని భార్య బుష్రా బీబీలకు ఊహించని షాక్ తగిలింది. తొషఖానా – 2 అవినీతి కేసులో ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ శనివారం తీర్పునిచ్చింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలులోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పులు వెలువరించడం గమనార్హం. యువరాజు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు ఖరీదైన 'బల్గరి' నగల సెట్ ను బహు మతి గా అందజేశారు. ప్రభుత్వ ఖాజానాకు (తోషఖానా)కు అప్పగించకుండా ఇమ్రాన్ అతని భార్య బుష్రా సొంత ప్రయోజనం కోసం తక్కువ ధరకు విక్రయించినట్లు వచ్చిన ఆరోపణపై కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ సంచలన తీర్పు ప్రకటించారు. ప్రధాని హూదాలో ఉంటూ నమ్మకద్రోహానికి పాల్పడినందుకు పాకిస్థాన్ పీనల్ కోడ్ సెక్షన్ 409 కింద 10 ఏళ్లు కఠిన శిక్ష, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద 7 ఏళ్లు సాధారణ శిక్ష విధించారు.

## హైదరాబాద్‌ను అలరిస్తున్న బుక్ ఫెయిర్

**– అరవింద్, సెల్: 95336 87400**

ఈ సంవత్సరం 2025 హైదరాబాద్ 38వ బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుంచి 29 వరకు మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9గంటల వరకు బుక్ ఫెయిర్ నడుస్తుంది.ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు హిందీ ఇంగ్లీష్ ఉర్దూ ఇతర భాషల పుస్తకాలు లభించును గత ప్రభుత్వం నుంచి సాంస్కృతిక శాఖ సాకారంతో తెలంగాణ ఏర్పడినప్పుడు నుండి బుక్ ఫెయిర్ ఆనాటి కమిటీ సభ్యుల ద్వారా ఇది నిర్వహిస్తున్నారు,ఈ సంవత్సరం తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ రచయిత లోక కవి అందెశ్రీ ప్రాంగణం పేరు రాష్ట్ర ప్రభుత్వం అలాగే సాంస్కృతిక శాఖ బుక్ ఫెయిర్ పేరు పెట్టడం సమస్త స్థానం లోక కవి పేరు పెట్టడం,అలాగే ప్రధాన వేదిక అలిశెట్టి రజిత పుస్తకాల ఆవిష్కరణ వేదిక కొత్తపల్లి వెంకటేష్ గౌడ్,రైటర్ స్టాల్ ఎస్ వి రామారావు, మీడియా స్టాల్ స్వేచ్ఛ గార్ల పేర్లు నామకరణం చేసినారు, అలాగే శ్రమజీవుల కోసం పోరాటం చేసినా కవి రచయితలు గతంలో సుద్దాల హనుమంతు,దాశరథి, సినారే, యుద్ధనౌక గద్దర్ గారు ఇలా ప్రాంగణం పేరు జానపదానికి,ప్రజాఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల పేర్లు పెట్టడం నేటితరం యువతకి పోరాట స్ఫూర్తిని అందిస్తుంది.

### చార్మినార్ సెల్ఫ్ తో పుస్తక పండుగ

ఈ సంవత్సరం ప్రజల్ని మరియు యువతని ఆకర్షించడం కోసం సెల్ఫీ విత్ చార్మినార్ తో ప్రత్యేకమైన ఆకర్షణీయంగా ఈ పుస్తకాల పండుగ ఆహ్వానం పలుకుతుంది,

### గ్రామాల్లో లైబ్రరీ కాపాడం కోసం డొనేట్ బుక్ బాక్స్ ఏర్పాటు

రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో ఉన్న లైబ్రరీ కాపాడడం కోసం అలాగే మారుమూల పల్లెలో ఉన్న యువత కోసం, బుక్ ఫేర్ నిర్వాహకులు దీన్ని ప్రత్యేకంగా గ్రామాల్లో బుక్ కల్చర్ పెంచడం కోసం గతంలో అధ్యక్షుడు మరియు కార్యదర్శి జూలూరు గౌరీశంకర్ చంద్రమోహన్ ఆనాడు ప్రత్యేకగా పుస్తకాలు సేకరించిన తర్వాత మన ఐఐటి చుక్కా రామయ్య గారి స్వగ్రామానికి మొట్ట మొదటిసారిగా పంపిణీ చేయడం జరిగింది.

### బుక్ ఫెయిర్ నేర్పిన పాఠాలు

రోజురోజుకు అభివృద్ధి పేరుతో ప్లాస్టిక్ భూతం మనల్ని వెంటాడుతూ ఉంది, దీనికి వినూత్నంగా ప్రతి సంవత్సరం ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ నిర్వాహకులు ప్లాస్టిక్ కి బదులుగా ఫ్రీ కాటన్ బ్యాగులు అందుబాటులో తీసుకురావడం, అలాగే పర్యావాన్ని కాపాడేందుకు సొసైటీలో ఆధ్వర్యంలో బ్యాగులు ఏర్పాటు చేస్తున్నారు బుక్ ఫెయిర్ అనేది విజ్ఞానంతో పాటు మన హక్కులని మన బాధ్యతల్ని నేర్పిస్తుంది అందుకే ఇదొక రీసెర్చ్ సెంటర్ గా కూడా భావించవచ్చు.

### బుక్ ఫెయిర్ చరిత్ర

1986లో ప్రారంభించినారు ముందుగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ ట్రస్ట్ ఏర్పాటు దీని ముఖ్య ఏర్పాట్లు గోపాల్ రావు గారు అలాగే ఆనాటి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ రాజేష్ గారు ఇలా కొంతమంది రచయితలు ప్రసూనకర్తలు మేధావులు కలిసి ఏర్పాటు చేసినారు, డిజిటల్ యుగంలో స్క్రీన్ల మధ్యన ప్రజలను పుస్తకాల వైపు నడిపిస్తున్న అరుదైన ఉద్యమం హైదరాబాద్ బుక్ ఫెయిర్, అలాగే తొలినాళ్లలో విద్యార్థులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని చరిత్ర ఉంది నిజం కాలేజ్ గ్రౌండ్ కి ( బషీర్బాగ్ ) కేంద్రంగా మొట్టమొదటిసారిగా నిర్వహించారు, అలాగే ప్రజలతో కలిసి పుస్తకం నడిచి దశ మరొక్కసారి నెక్లెస్ రోడ్ పక్కన పెట్టడం ఆ తర్వాత సామాన్య ప్రజలకు చేరువుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్కి మార్చడం జరిగింది అలాగే కొనసాగుతూనే నేటి ప్రధాన వేదిక ఆధునిక సదుపాయాలతో లక్షలాది పాఠకులను ఆకర్షిస్తున్న స్థలం మన ఎన్టీఆర్ స్టేడియం ( ఇందిరా పార్క్ ) ఇలా మనకు ప్రజలకు చేరువయ స్థలం ఏర్పాటు చేస్తూ ఉన్నారు, కలకత్తాలోని కేరళలోని బుక్ ఫెయిర్ మరియు ఎగ్జిబిషన్ కి ఒక ప్రత్యేకమైన జీవో ఇచ్చినారు ఆ రాష్ట్రాల్లో ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకి స్థలాన్ని కేటాయించారు, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన జీవో ఇచ్చి ప్రభుత్వం ఇప్పుడు సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో నడిపిస్తూ ఉంది, ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హక్కులు మన హైదరాబాద్ బుక్ ఫెయిర్ కు కూడా కల్పించాలని ఈ బుక్ ఫెయిర్ కోరుతుంది

### ప్రజల వద్దకు పుస్తకం

పుస్తకం చేతిలో ఉంటే మనిషి మనసు వికసిస్తుంది, ఓపెన్ యూనివర్సిటీ లాంటిది ఈ పండుగ, ఒక సిర చుక్క లక్ష మెదడుకు కదలిక, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనేది జ్ఞాన తెలంగాణ ద్వారా ఏర్పాటు కావడం, నిజానికి చదివే కల్చర్ అనేది సాయుధ పోరాటంలో ఆనాటి కమ్యూనిస్టు నాయకులు ప్రజలకు ప్రజలకు విద్య నేర్పారు పోరాటాలు నేర్పారు, మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి గారు చంద్రశేఖర రావు గారు ఆనాడు ప్రపంచ తెలుగు మహాసభలు కూడా మన హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించారు అంటే భాషను అక్షరాన్ని కాపాడడం కోసం ఈ బుక్ ఫెయిర్ కూడా హయన పోసింది, మారుమూల ప్రాంత ప్రజలు కి ఆదిలాబాద్ భద్రాచలం గ్రామాల్లో ఉన్న ఈ పుస్తకం చేరాలని ఈ బుక్ ఫెయిర్ యొక్క ముఖ్య ఉద్దేశం

### నేషనల్ బుక్ ట్రస్ట్ ఏర్పాటు

NBT నేషనల్ బుక్ ట్రస్ట్ అనేది 1957 లో నెహ్రూ గారు ప్రారంభించారు ఆనాటి ప్రధానమంత్రి ఇది భారత ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది దీని ఉద్దేశం ఏమిటంటే నెహ్రూ గారు ఒక గొప్ప పాఠకుడు నేర్ గారు మాటల్లో పుస్తకాలు ప్రజలకు చేరితే ప్రజాస్వామ్యం బలపడుతుంది అంటారు. 22 కి పైగా భారత భాషల్లో ప్రచురణ చేయడం చదువు లేని వర్గాలకు కూడా జ్ఞానాన్ని చేరేలా ప్రయత్నం జ్ఞానం ఉత్పత్తి సాధనలను ప్రజల చేతిలో పెట్టి ప్రయత్నం చేసినారు, ఈ సంస్థ భారత దేశంలో జ్ఞానం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా పుస్తకం మార్కెట్ సరుకుగా మారకుండా ప్రజాస్వామ్యం ఆలోచనలకు కార్యరూపం ఇచ్చిన సంస్థ నేషనల్ బుక్ ట్రస్ట్ ( NBT ), 1950లో భారత దేశంలో పుస్తకాలు ఖరీదైనవి చరిత్ర శాస్త్రము ప్రపంచంలో చాలా ఉన్నా భారతీయ భాషలో లేవు ప్రచురణ రంగం ప్రైవేటు చేతుల్లో ఉండి, పుస్తకానికి దూరంగా మిగిలిపోయినాడు ఈ పరిస్థితుల్లో ప్రజలు చేతిలో ఓటు ఉన్న ఆలోచనలు లేకుండా పోయింది, అందుకోసమే ప్రజలకు పుస్తకం చేరాలని ఉద్దేశంతో ఆనాడు నేషనల్ బుక్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినారు

### పుస్తకాన్ని బతికిద్దాం

పుస్తకం కన్నతల్లి పాత్రను పోషిస్తుంది, పుస్తకాలు మాట్లాడుతాయి గడిచిన దినాలను తలపోస్తాయి, పాత ప్రపంచాన్ని వెళ్లి పోయిన మనుషులను, ఇవాళనా నిన్న రేపు ప్రతి క్షణాన్ని గుర్తు చేస్తుంది ఈ పుస్తకం నేడు లోతైన విజ్ఞానం రావాలంటే చదవడం చాలా అవసరం. నేడు ఆర్థిక అసమానతలు ఉపాధి ఒత్తిళ్లు సాంకేతిక సంఘటనలు విలువలు చేయిస్తున్నటువంటి అనేక సవాలను ఎదుర్కొంటుంది ఈ సమస్యలను అర్థం చేసుకోవాలంటే ఒక రకమైన పుస్తకాలు కాదు, విభిన్న రకాల పుస్తకాలు చదవడం అవసరం, ఈ మధ్యకాలంలో ఖమ్మం జిల్లాలో రఘునాథం పాలెం మండలంలో చీమపాడి లో అక్కడ ఉన్న ప్రజలు పెళ్లయిన తర్వాత గ్రామ గ్రంథాలయానికి నమస్కరించిన వాళ్లకు తోచిన ఆర్థిక సహకారాన్ని అందించి వెళ్తారు అక్కడ ఉన్న ప్రజలు పుట్టినరోజులు పెండ్లి రోజుల సందర్భంగా పుస్తకాలు గ్రంథాలయానికి ఇస్తారు అలా అక్కడ పుస్తకాన్ని బతికించుకుంటారు, అదేవిధంగా మనసులోని అనుభూతిని పెంచడానికి కూడా సాహిత్యం అవసరం సామాజిక శాస్త్రం పుస్తకాలు సమాజం గమ్యాన్ని అర్థం చేసుకోవాలని దారి చూపేది ఈ పుస్తకమే ఆర్థిక ఉపాధి అభివృద్ధి అంశాలపై స్పష్టత ఇస్తూ చరిత్ర సంస్కృతిని పుస్తకాలు భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నాయి రేపటి తరం కోసం ఈ పుస్తకాలను బతికిద్దాం కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో అక్కడ కొత్తగా తీసినటువంటి పుస్తకాలు మరియు ఇతర పబ్లిక్లిష్ నుంచి వస్తున్న పుస్తకాలని రాష్ట్ర ప్రభుత్వం 500 కాపీలను కొని గ్రంథాలకు ఇవ్వడం జరుగుతుంది ఇలా మన తెలంగాణ రాష్ట్రంలో చేస్తే విజ్ఞానం తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుంది

### యువతకి నిరంతరం స్ఫూర్తినిచ్చే మిత్రుడు పుస్తకం

ఒక మంచి పుస్తకాన్ని మొదటిసారి చదివితే ఒక కొత్త స్నేహితుడు సంపాదించుకున్నట్టు ఉంటుంది, మళ్లీ మళ్లీ చదివితే పాత స్నేహితుని కలిసిన ఆనందం దొరుకుతుంది, కరోనా తర్వాత గూగుల్ ఇంస్టాగ్రామ్ వాడకం బాగా పెరిగింది ఈ తరం అంత డిజిటల్ వేదికలపై క్రియాశీలకంగా ఉంటున్నారు, అలాగే ఈ బుక్ లో ఆన్లైన్లో పుస్తకాలు చదివినప్పుడు నచ్చిన లైన్ నచ్చిన వాళ్ళకి సామాజిక మధ్య హైలెట్ చేసి ఒకరికొకరు పంపుకుంటున్నారు, యువతకు డ్రగ్స్ నివారణపై మొబైల్ వాడటం వల్ల నష్టాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు నిరంతరం పోటీ పరీక్షలతో కుస్తీపట్టే యువతరానికి ఈ పుస్తకాల పండుగ ఆలోచించే శక్తినిస్తుంది.

### పుస్తకానికి ప్రజలకి వారధి ప్రభుత్వం

కొన్ని పుస్తకాలు వచ్చి చూడాలి కొన్ని పుస్తకాలు మింగేయాలి



కొన్ని పుస్తకాలు నమ్మాలి కొన్ని పుస్తకాలు జీర్ణం చేసుకోవాలి నీటి వేగవంతమైన డిజిటల్ యుగంలో సమాచారానికి కొద్దిగా లేదు కానీ ఆ సమాచారంలో లోతైన ఆలోచనత్మకమైన మానవ స్పర్శ తగ్గిపోతున్నాయి, కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొట్టి పక్షా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు అభిరుచులు గ్రామాల్లో లైబ్రరీని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించారు ఒక ఇంటర్వ్యూలు అడిగితే ఇలా చెప్పాడు చేసి చూపెట్టినాడు ఈ నేపథ్యంలో పుస్తకాల ప్రదర్శన మళ్లీ ఆలోచించి అలవాటు వైపు నడిపిస్తాయి తెరల ప్రపంచం నుంచి పటాల ప్రపంచానికి తీసుకెళ్తుంది, ఇది కేవలం పుస్తకం విక్రయ కేంద్రాలు మాత్రమే కాకుండా సాహిత్యానికి ఆలోచనలకు సంభాషణలకు జీవం పోయేనున్న సాంస్కృతిక ఉద్యమాలకు అందుకే ప్రభుత్వాలు పుస్తకానికి ప్రచురణ ఖర్చులు సబ్సిడీ ఇవ్వాలి 18 శాతం ఉన్న జీఎస్టీ నుంచి వెసలు బాటు కల్పించాలి ఇలా వారధి కావాలి పుస్తకానికి.

### రాజకీయ పార్టీలు పుస్తకానికి తోడు నిలవాలి

బంధువులు ఆత్మీయులు స్నేహితులు నుంచి కూడా లభించని సుఖం సంతోషం పుస్తకం నుంచి లభిస్తుంది స్వాతంత్ర ఉద్యమంలో కూడా పుస్తకమే కీలకమైనది, జైల్లో ఉన్న భగత్ సింగ్ కూడా పుస్తకాన్ని చదువుతూ ఉంటాడు ఇతర రచనలు సంబంధించిన పుస్తకాలు చదివినాడు చనిపోయే చివరి క్షణం వరకు, సాయిధ పోరాటంలో పోరాటంలో రాత్రి బదులు పెట్టి మలిదశ తెలంగాణ పోరాటంలో పుస్తకాలు కీలకం విద్యార్థుల్ని ప్రజల్ని చైతన్యవంతులు చేయడం కూడా ఈ పుస్తకం ద్వారానే, చాలా సందర్భాల్లో తెలంగాణలో ఉన్న మేధావులు చెప్తారు అక్షరం ద్వారానే తెలంగాణ వచ్చింది, ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్తుకు ఒక కరదీపికతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్ తయారుచేసి భావితరాలకి అందజేయడం కోసం ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది, సమాచారం కోసం %ూ×% వచ్చిన తర్వాత పుస్తకం పట్టుకోవడం మరిచి ఫోన్ ద్వారానే సమాచారం దొరుకుతుందని ఒక నమ్మకంతో ఉన్నారు, రేపటి విజ్ఞాన తెలంగాణకి మీరు కూడా పుస్తకాన్ని ఆదరించాలని భవిష్యత్ తరానికి పుస్తకాన్ని పరిచయం చేయాలి మీరు.

### బుక్ ఫెయిర్ విజ్ఞాన భాండాగారం

పుస్తకం చేతిలో ఉంటే మనిషి మనసు విస్తరిస్తుంది, పుస్తక ప్రదర్శనలో ఉంటే సమాజమే ఆలోచిస్తుంది, కొత్త రచయితలకు సాహిత్య ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేస్తూ, మానవులను సంక్లిష్టమైన పరిస్థితుల్లో విభిన్న రకాల పుస్తకాల చదవడంలో మనుషులను బాధ్యత గల పౌరులుగా దిద్దుతుంది. ఈ ప్రదర్శనలో అన్ని ఒకే వేదికపై లభించడం వల్ల పాఠకుడు చదివే పరిధి విస్తరిస్తుంది, ఏకపక్ష ఆలోచనలు నిలువరించే పాఠకుడు రచయిత ప్రచురణ కర్త మధ్య సంభాషణ ఏర్పడతాయి, అన్ని వయసులో వర్గాల్లో పట్టణం అలవాటును ప్రోత్సహించడంలో కీలకం అవుతుంది, పుస్తకాలు తక్కువ ధరలకు అందుబాటులో ఉంటా ఇది విద్యార్థుల్లో ప్రజలలో ఎక్కువగా ఆకర్షణ పెంచుతుంది, డిజిటల్ యుగంలో అచ్చు పత్రాలకు ఆదరణ,అంతర్జాతీయ పబ్లిషర్స్ భాగం పంచుకుంటూనే జాతీయ స్థాయి పబ్లిషర్స్ స్టాళ్ళు ఏర్పడడం అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ తీసుకొని వెళ్తున్నారు రేపటి తరం అందించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది, రండి మనమందరం పుస్తకాల పండుగలో కలుద్దాం, కొత్తగా వచ్చిన పుస్తక పై చర్చిద్దాం మేధావులు, ఉపాధ్యాయులు, రాజకీయ యువకులు, పుస్తకాల లవర్స్ అందరం ఈసారి మళ్లీ కలుద్దాం రండి పుస్తకాల పండుగకి.

# ప్రజా వేగుల చట్టం

## - పారదర్శకత, జవాబుదారితనం, అవినీతి వ్యతిరేక పరిపాలనకు రాజ్యాంగ ఆయుధం

"అవినీతి వ్యతిరేక పరిపాలన అనే కలను సాకారం చేసుకుందాం"భూమికజిప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వం ప్రజల నమ్మకంతో పనిచేయాలి. కానీ అవినీతి, అధికార దుర్వినియోగం, ప్రజా ధన దోపిడీ పెరిగినప్పుడు ప్రజాస్వామ్య మూల స్తంభాలు దెబ్బతింటాయి. అటువంటి సందర్భాల్లో నిజాన్ని బయటపెట్టే ధైర్యం ఉన్న వ్యక్తులే ప్రజా వేగులు . వారు సమాజానికి కళ్ళు, చెవులుగా మారి, ప్రభుత్వ వ్యవస్థను సరిదిద్దే కీలక పాత్ర పోషిస్తారు. రాజ్యాంగ పరంగా పౌరుడి పాత్ర & బాధ్యతభారత రాజ్యాంగం పౌరుడికి మౌలిక హక్కులతో పాటు సామాజిక బాధ్యతను కూడా అప్పగించింది. ఆర్టికల్ 19(1)(a) - భావ వ్యక్తీకరణ స్వేచ్ఛప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించడం పౌరుడి మౌలిక హక్కు. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన విషయాలను వెలుగులోకి తేవడం నేరం కాదు... ఆర్టికల్ 21 – జీవించే హక్కుఅవినీతి వల్ల ప్రజల ఆరోగ్యం, విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. అవినీతిని అడ్డుకోవడం అంటే ప్రజల జీవించే హక్కును కాపాడటమే... ఆర్టికల్ 51ఎ – మౌలిక విధులుప్రజా ఆస్తిని కాపాడటంసమాజ హితం కోసం బాధ్యతగా వ్యవహరించడం ఈ విధుల ఆత్మస్ఫూర్తే ప్రజా వేగుల భావన.ప్రజా వేగుల ప్రాధాన్యతప్రజా వేగులు:ప్రభుత్వ శాఖల్లోని అక్రమాలను బయటపెడతారుప్రజా ధన దుర్వినియోగాన్ని అడ్డుకుంటారుభవిష్యత్ అవినీతికి భయభ్రాంతి కలిగిస్తారు.పారదర్శక పరిపాలనకు బాటలు వేస్తారు.ప్రజా వేగులను కాపాడుకుంటే ప్రజా సొమ్మును కాపాడుకున్నట్టే.అనుబంధ చట్టాలు – పౌరుడికి ఉన్న చట్టబద్ధ ఆయుధాలుసహా చట్టం 2005ప్రభుత్వ సమాచారాన్ని అడగడం పౌరుడి చట్టబద్ధ హక్కుప్రశ్నలు అడగడం చట్ట విరుద్ధం కాదుసమాచారం అడిగిన వ్యక్తి గుర్తింపు అవసరం లేదు ప్రజా వేగుల రక్షణ చట్టం 2014,అవినీతి, అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే వ్యక్తికి రక్షణవేగుడి గుర్తింపును రహస్యంగా ఉంచాల్సిన బాధ్యతవేధింపులు, ప్రతీకార చర్యలను నిషేధం అవినీతి నిరోధక చట్టం 1988,లంచాలు, అక్రమ లాభాలు నేరాలువేగుల సమాచారమే అనేక కేసులకు ఆధారంచట్టం ప్రకారం సమాచారం అడిగిన పౌరుడి / ప్రజా వేగుడి భద్రత ఎవరి బాధ్యత? సహా చట్టం దరఖాస్తుదారు లేదా ప్రజా వేగులుగా వ్యవహరించిన పౌరుడి భద్రత వ్యక్తిగత విషయం కాదు. ఆర్టికల్ 21 ప్రకారం పౌరుడి ప్రాణ, స్వేచ్ఛ భద్రత ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యత.



**భద్రత కల్పించాల్సిన బాధ్యత:**

సంబంధిత ప్రభుత్వ శాఖపౌర సమాచార అధికారి,అప్పిలేట్ అధికారి,సమాచార కమిషన్,రాష్ట్ర ప్రభుత్వం / కేంద్ర ప్రభుత్వంవేగుల ఉనికిని రహస్యంగా ఉంచాల్సిన చట్టబద్ధ బాధ్యతప్రజా వేగుడి పేరు, చిరునామా, గుర్తింపు వివరాలు బయటపెట్టడం చట్టవిరుద్ధం.ప్రజా వేగుల రక్షణ చట్టం 2014, ప్రకారంగుర్తింపును పూర్తిగా గోప్యంగా ఉంచాలిసమాచార హక్కు చట్టం ప్రకారందరఖాస్తుదారుడి పేరు సమాచారం ఇవ్వడంలో అసంబద్ధం గోప్యత అనేది అధికారి ఇష్టంపై ఆధారపడిన విషయం కాదు – అది చట్టబద్ధ ఆదేశం.ప్రభుత్వ అధికారి పేరు బయట పెడితే ఎలాంటి శిక్షలు? సహా చట్టం– 2005 – సెక్షన్ 20పౌర సమాచార అధికారి లేదా అధికారి: దరఖాస్తుదారుడి వివరాలు బయటపెడితేవేధింపులు, బెదిరింపులకు కారణమైతేశిక్షలు:రోజుకు ?250 జరిమానా గరిష్ఠంగా ?25,000 ఫైన్‌శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు (సస్పెన్షన్ / తొలగింపు) ప్రజా వేగుల రక్షణ చట్టం, 2014వేగుడి గుర్తింపును వెల్లడిస్తేజైలు శిక్షజరిమానాజిరెండూ కలిపి విధించే అవకాశం భారతీయ న్యాయ సంహిత (ఐ పి సి / బి ఎన్ ఎస్)పేరు బయటపెట్టడం వల్ల:బెదిరింపులుప్రాణహానిజిమానసిక వేధింపులు జరిగితేసంబంధిత అధికారి పై క్రిమినల్ కేసు ం వ్యక్తిగత బాధ్యత తప్పదు.ప్రభుత్వ రక్షణ వర్తించదు. పేరు బయటపెట్టడం ఎందుకు ప్రజాస్వామ్యంపై దాడి?సత్యాన్ని అణిచివేయడంభవిష్యత్ వేగులను భయపెట్టడంఅవినీతిని రక్షించడంఅందుకే కోర్టులు స్పష్టం చేశాయి:ప్రజా వేగులపై ప్రతీకారం అంటే– ప్రజాస్వామ్యంపై దాడి."పౌరుడికి అందుబాటులో ఉన్న రక్షణ మార్గాలురాష్ట్ర / కేంద్ర సమాచార కమిషన్,ప్రజా వేగుల అథారిటీ,మానవ హక్కుల కమిషన్,న్యాయ సేవధికార సంస్థలు (ఉచిత న్యాయం)హైకోర్టు (ఆర్టికల్ 226)ప్రజా వేగులు ప్రభుత్వానికి శత్రువులు కాదు – ప్రజాస్వామ్యానికి రక్షకులు.వారిని కాపాడటం అంటే:ప్రజా ధనాన్ని కాపాడటంరాజ్యాంగ ఆత్మను కాపాడటంభవిష్యత్ తరాలకు న్యాయమైన పాలన ఇవ్వడంలిలి"అవినీతి వ్యతిరేక పరిపాలన అనే కల కల కాదు –ప్రతి పౌరుడు ప్రశ్నించే ధైర్యం చేస్తే అది సాధ్యమే.మధుబాబు చికిలే, జాతీయ డైరెక్టర్, ప్రపంచ మానవ హక్కుల సమితి..

# రాయికోడ్ బాహుబలి ఇటురా...

**-సర్పంచుల అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపు**

**-విజయాన్ని ప్రశంసించిన మాజీ మంత్రి హరీష్ రావు**



**రాయికోడ్, ప్రజాజ్వాల :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శనివారం ఆందోల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై సర్పంచులను అభినందించారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్‌లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాలమోల్ల రాధా తుకారం జిల్లాలోనే అత్యధికంగా 1,349 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం విశేషమన్నారు. ఈ ఘన విజయానికి గుర్తుగా "రాయికోడ్ బాహుబలి ఇటురా" అంటూ మాజీ మంత్రి హరీష్ రావు వేదికపైకి రావాలని ఆహ్వానించడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు నియోజకవర్గంలోనే రాయికోడ్ మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలిపించుకున్న మండల పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్‌ను నేతలు ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. సభలో మాట్లాడిన నాయకులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టా, ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్ , ఎంపీపీ కోచింగ్ సభ్యులు అబెద్ , మాజీ ఎంపీటీసీలు నిరంజన్ , విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల నూతన సర్పంచులు, ఉపసర్పంచ్లు నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.



షాపూర్ నగర్ పట్కర్ కత్రి సమాజ్ శ్రీ సోమవంశి సహస్రార్జున క్షత్రియ సమాజ వారి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి, యువ నాయకులు రావుల పృథ్వి, రవికాంత్, గోపాలకృష్ణ, సింగారం మల్లేష్, సత్యనారాయణ, మధు, నవీన్, శ్రీకాంత్, రామారావు తదితరులు

కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల

# కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణ కార్యక్రమం





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, అలాగే ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్ శ్రీ అశోక్ పొడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ ఎ సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీహరి బుక్య, జి. జగదీశ్వరరావు, ఈ తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. వారి పాల్గొనడం సాంకేతిక చర్చలకు పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది. అదేవిధంగా రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) ఆర్కెవి నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్ నిస్టాలతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్ఎస్ పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం మరియు సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన మరియు ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు మరియు అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సీఈపీ లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి...

## స్టార్ హాస్పిటల్ డైరెక్టర్ పోలీస్ సతీష్ కుమార్



**పుల్కల్, ప్రజాజ్వాల**

ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్ పోలీస్ సతీష్ కుమార్ అన్నారు. తన తండ్రి పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందర్భంగా స్వగ్రామమైన పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేటలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంతూర్, రాయిపాడ్, సింగూర్, పుల్కల్ గ్రామాల నుండి రోగులు ఆధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ప్రముఖ వైద్యులైన జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ పరుశరామ్,డాక్టర్ బిందు, గైనకాలజీస్ట్ డాక్టర్ సుచరిత, అప్తామాలజీస్ట్ డాక్టర్ మహేష్, అర్థోపేడిక్ డాక్టర్ అనంద్, స్కిన్ స్పేషలిస్ట్ డాక్టర్ శంకర్ చౌహాన్ ల బృదం రోగులను పరీక్షించి అవసరమైన వైద్యం చేశారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, సంగప్ప కుటుంబ సభ్యులు రక్త దానం చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మూత పడ్డ సూపర్ మాక్స్ కంపెనీలో విలువైన యంత్రాలు మాయం

**-భారీగా చోరీ జరిగినట్లు గుర్తించి ఆందోళనలో కార్మికులు..**

**-జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్మిక నాయకులు**

**-రూ.50కోట్లకి పైగా విలువైన సామాగ్రి ఉంటుందని ప్రాథమిక వెల్లడి**

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో రూ.50కోట్ల విలువైన యంత్ర సామాగ్రి చోరీకి గురైందని,ఈ మేరకు కార్మికులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కార్మికులు ఫిర్యాదు చేశారు. ఈ పరిశ్రమ మూడేళ్ల క్రితం మూతపడిందని, ప్రస్తుతం ఎన్.సి.ఎల్.టి (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉంది. బ్లేడ్స్ తయారు చేసే యూనిట్ యంత్ర మిషినరీ లు మొత్తం మాయమైనట్టు కార్మికులు ఫిర్యాదులో పేర్కొన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది పరిశ్రమను కార్మికులతో కలిసి పరిశీలించారు. దాదాపు పది లారీల్లో పట్టే అంత యంత్రాలు మాయమైనట్టు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కంపెనీలో యజమాన్యానికి కార్మికులకు మధ్య కోర్టులో వివాదం నడుస్తుంది. బకాయిలు చెల్లించాలని కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది. కంపెనీ సెక్యూరిటీ కి తెలియకుండా యంత్రాలు బయటకు ఎలా వెళ్లాయని యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాగా కార్మికులు ఇచ్చిన ఫిర్యాదును అధికారికంగా తీసుకోవడానికి తమకు అనుమతి లేదని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ తెలిపారు. ఎన్సిఎల్టి అధికారులు సోమవారం వచ్చి ఫిర్యాదు చేస్తామని తెలిపినట్టు పేర్కొన్నారు. మాయమైన యంత్రాల విలువ 50 కోట్లకు పైగా ఉంటుందని యూనియన్ జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.

## రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో

# దళితుల దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**-జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి మహా ఎంఆర్పీఎస్ డిమాండ్**





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్పీఎస్ డిమాండ్ చేసింది. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 24 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వ్డ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని మహా ఎంఆర్పీఎస్ డిమాండ్ చేసింది. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. భూదాల విజయభాస్కర్ మాదిగ మాట్లాడుతూ.. రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు,కిషన్ రావ్ మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్,అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు. జి హెచ్ఎంసి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి జాక్ ఏర్పాటు. ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన సమితి (జాక్) ఏర్పాటు చేసినట్లు ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూదాల భాస్కర రావు,ముత్యపాగ నర్సింగ్ రావ్, బుచ్చయ్య, సిద్దయ్య, పెరుమాండ్ల గోపాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య (కాక)గోపాల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పృథ్వీ, మహా ఎమ్ ఆర్ పి 2మహిళా నాయకురాలు జాజల రమ్యా, సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

**-కొలన్ హన్మంత్ రెడ్డి, రూ.3లక్షల ఎల్వోసి పత్రాలు అందజేసిన కెహెచ్ఆర్**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని, అర్హులు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీ వాసులు కె రమణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 3లక్షల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరి చేయించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రూ.3లక్షల ఎల్వోసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అచ్చమ్మా, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కో -ఆర్డినేటర్‌గా కామేశ్వర్ రావు





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గరగాపాటి కామేశ్వర్ రావుకో ఆర్డినేటర్ మేడ్చల్ మల్కాజ్గిరి, ఓబిసి సోషల్ మీడియా కాంగ్రెస్ కమిటీ, ఎన్నికైన సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అధ్యక్షులు ఎండి లాయక్, అజయ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం దుర్మార్గం

**-జి రాంజీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి**

**-లక్షలాది మంది ఉపాధికి దూరమయ్యే ప్రమాదం**


**- వ్యాకాస సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**



**పాలకుర్తి,ప్రజాజ్వాల:**
ఉపాధి హామీ చట్టాన్ని పథకం గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న విమర్శించారుశనివారం పాలకుర్తి మండల కేంద్రంలో వ్యాకాస సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కరువై గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలు, వ్యవసాయ కార్మికులు, దళితులు. వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పై పోరాడి 2005లో ఈ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టాం కోట్లాదిమంది జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందని అన్నారు. ఈ చట్టాన్ని విస్తరించి పట్టణాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉండగా గ్రామాల్లోనూ తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారులిప్రభుత్వాల దయ దక్షిణాలపై ఆధారపడి ఉపాధి పనులు చూపాలని ఉద్దేశంతో పథకంలో మార్పులు చేయడం కేంద్ర ప్రభుత్వం భూస్వామ్య మనువాద భావాజాలానికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఇప్పటివరకు 100% నిధులు ఇస్తున్న కేంద్రం 60 శాతం ఇస్తామని మిగిలిన 40 శాతం రాష్ట్రాలు భరించేలా అమలు చేయడం చట్టం లక్ష్యాన్ని కాలరాయడమని అన్నారు. జాబ్ కార్డుల హేతు బద్ధీకరణ పేరుతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్న కోట్లాదిమంది కార్డులను తొలగించేయాల కొత్త నిబంధన చేర్చిందని వ్యవసాయ పనులు జరిగే 60 రోజులు ఉపాధి నిలిపివేయాలి అనుకోవడం కేవలం భూస్వాములు ధనిక రైతులపై ఆధారపడేలా చేసేందుకేనని అభ్యంతరం వ్యక్తం చేశారు.నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మల్లరాజు నరేష్, జే శోభన్, పెండ్లి భాస్కర్, ఏ సమ్మయ్య, ఏ నాగరాజు, ఎల్లయ్య, కత్తుల అశోక్, తోట రాజు, జి కొమరమ్మ, పి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ కళా పీఠం పురస్కార గ్రహీతల ఎంపిక

**-2025 డిసెంబర్ 31న పాలకుర్తిలో ప్రదానం**


సోమనాథ కళా పీఠం
sOmanAtha kaLA peeTham





**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జనగామ జిల్లా పాలకుర్తిలోని "సోమనాథ కళా పీఠం" సాహిత్య సాంస్కృతిక వేదిక 2023-24 ద్వైవార్షిక పురస్కార గ్రహీతల ఎంపిక ప్రక్రియ పూర్తి అయింది అని పీఠం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్. రాపోలు సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. "సోమనాథ సాహిత్య పురస్కారం" కు డాక్టర్. దివాకర్ల రాజేశ్వరి (బెంగళూరు), "సోమనాథ సామాజిక శోధన పురస్కారం" కు డాక్టర్. పండితారాధ్యుల సీత (ద్వారకా తిరుమల, ఏలూరు జిల్లా), "సోమనాథ రంగస్థల పురస్కారం" కు మోహన్ సేనాపతి (హైదరాబాద్), "పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారం" కు కోడిహళ్లి మురళీ మోహన్ (అనంతపురము జిల్లా), "వి చలపతి రావు సాహిత్య పురస్కారం" కు డాక్టర్. చెన్నమనేని పద్మ (బోర్నపల్లి, జగిత్యాల జిల్లా), "బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం" కు డాక్టర్. దామెర వెంకట సూర్యా రావు (విశాఖపట్టణం), "డా. రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం" కు బొడిగె సూర్య ప్రకాశ్ (లక్ష్మినారాయణ పురం, పాలకుర్తి మండలం), దేవగిరి రాజయ్య స్మారక బిరుదు కు డాక్టర్. కె. బాలస్వామి (మరికల్, నారాయణపేట జిల్లా) ఎంపికైనరు. శ్రీ రాపోలు ఆనంద భాస్కర్, డాక్టర్. లింగంపల్లి రామచంద్ర, డా. టి. శ్రీరంగ స్వామి, డాక్టర్. మార్గం లక్ష్మీనారాయణ (సమన్వయకర్త) లతో కూడిన న్యాయ నిర్ణాయక మండలి ఈ ఎంపిక చేసింది. 2025 డిసెంబర్ 31 బుధవారం నాడు పాలకుర్తిలో పురస్కార ప్రదానం చేయనున్నారు.

# అమెరికాను వీడొద్దు.. వీసాదారులకు గూగుల్ హెచ్చరిక




గూగుల్ సంస్థ తన ఉద్యోగులకు కీలక హెచ్చరిక చేసింది. అమెరికాకు మళ్లీ తిరిగొచ్చేందుకు వీసా స్టాంపింగ్ అవసరమైన వారు దేశాన్ని వీడొద్దని సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.అమెరికా వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడుతున్న నేపథ్యంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఉద్యోగులకు కీలక సూచన చేసింది. అమెరికాకు తిరిగొచ్చేందుకు వీసా స్టాంపింగ్ అవసరమైన వారు విదేశీ పర్యటనలు పెట్టుకోవద్దని సూచించింది. ఈ మేరకు ఉద్యోగులకు సంస్థ అంతర్గత లేఖలో సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వీసా స్టాంపింగ్‌కు సంబంధించి కొన్ని సందర్భాల్లో 12 నెలల వరకూ జాప్యం జరుగుతున్నట్టు ఉద్యోగులను గూగుల్ హెచ్చరించింది. హెచ్-1బీ, హెచ్-4, ఎఫ్, జే, ఎమ్ వీసాలతో గూగుల్‌లో పని చేస్తున్న వారిని ఉద్దేశిస్తూ ఈ మెమో జారి చేసినట్టు సమాచారం. ' యూఎస్ ఎంబసీలు, కాన్సులేట్‌లల్లో వీసా స్టాంపింగ్‌లో చాలా ఆలస్యం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో 12 నెలల పాటు జాప్యం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి అప్రమత్తంగా ఉండండి' అని సంస్థ పేర్కొంది.ఈ నెల మొదట్లో అమెరికా విదేశాంగ శాఖ.. వివిధ వీసాదారుల సోషల్ మీడియా అకౌంట్‌ల పరిశీలనను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన విషయం తలిసిందే. ఇందుకోసం ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది మార్చ్, ఏప్రిల్ నెలలకు వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. ఇక ఈ వాయిదాలు వచ్చే ఏడాది అక్టోబర్ వరకూ వెళ్లే అవకాశం కూడా ఉన్నట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి. ఇక విదేశీయుల రాక కట్టడి కోసం ట్రంప్ ప్రభుత్వం ఇటీవల హెచ్-1బీ వీసా ఫీజును ఏకంగా లక్షడాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే, అమెరికన్ల ప్రయోజనాలను కాపాడుకునేందుకే ఈ ఫీజును తెచ్చినట్టు ప్రభుత్వం పేర్కొంది. వీసా పొందేందుకు తమ అర్హతలను నిరూపించుకున్న వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదని పేర్కొంది.

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో పరిమితంగా ట్రంప్ ప్రస్తావన.. విమర్శల వెల్లువ



ఇటీవల విడుదలైన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ ప్రస్తావన తక్కువగా ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ చీకటి కోణం జనాలకు తెలియకుండా చేస్తున్నారంటూ డెమాక్రాట్‌లు విమర్శలు ఎక్కుపెడుతున్నారు.లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు అమెరికాలో కలకలం రేపుతోంది. అమెరికా చట్టసభల ఆదేశాల మేరకు న్యాయశాఖ శుక్రవారం ఈ కేసుకు సంబంధించిన వేల కొద్దీ డాక్యుమెంట్స్‌ను విడుదల చేసింది. అయితే, ఈ డాక్యుమెంట్స్‌లో ట్రంప్ ప్రస్తావన పరిమితంగా ఉండటంతో ప్రస్తుతం విమర్శలు రేగుతున్నాయి. ట్రంప్‌ను ఆయన రాజకీయ ప్రత్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.న్యూయార్క్ టైమ్స్ కథనాల ప్రకారం, ఈ డాక్యుమెంట్స్‌లో ట్రంప్ పేరు ప్రస్తావన చాలా పరిమితంగా ఉంది. ఇక ఫొటోల్లోని కొందరు మహిళల ముఖాలు కనబడకుండా మసకగా మార్చారు. ఇతర ఫొటోల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ కూడా ఉండటంతో పెద్ద దుమారం రేపుతోంది. స్విమ్మింగ్ పూల్‌లో ఈతకొడుతున్నట్టు, ఓ బాత్ టబ్‌లో స్నానం చేస్తున్నట్టు ఉన్న బిల్‌క్లింటన్ ఫొటోలు ప్రస్తుతం అమెరికాలో చర్చనీయాంశంగా మారాయి. మరో చిత్రంలో బిల్ గేట్స్ ఓ అమ్మాయితో కలిసి ఫొటో దిగిన వైనం కూడా కలకలం రేపుతోంది.రాబోయే వారాల్లో మరిన్ని డాక్యుమెంట్స్ విడుదల చేస్తామని డిప్యూటీ అటార్నీ జనరల్ తెలిపారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతున్న ఉదంతాల్లో బాధితుల వివరాలు, ఫొటోలను దాచిపెట్టామని అన్నారు. ఈ ఘటనపై శ్వేతసౌధం కూడా స్పందించింది. ప్రపంచంలో ఏం జరిగినా పట్టనట్టు క్లింటన్ ఎలా రిలాక్స్ అవుతున్నాడో చూడండి అని శ్వేత సౌధం ట్వీట్ చేసింది. మరోవైపు, డెమాక్రటిక్ పార్టీ నేతలు ట్రంప్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ట్రంప్‌ను కాపాడుకునేందుకు డాక్యుమెంట్స్‌లో ఆయన ప్రస్తావనను పరిమితం చేశారంటూ విమర్శలు ఎక్కుపెట్టారు. ట్రంప్ గతంలోని చీకటి కోణాన్ని ప్రజలకు కనబడకుండా చేస్తున్నారని ఆరోపించారు.

# సూపర్ మ్యాక్స్ కంపెనీలో చోరీ ఘటన పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యంత్ర సామాగ్రి చోరీకి గురైందని కార్మికులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన కంపెనీకి వెళ్లి కార్మికులతో కలసిచోరీ జరిగిన యంత్ర సామగ్రి ఉండే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీడిమెట్ల సిఐ తో మాట్లాడి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కంపెనీ 2 1/2 ఏళ్ల క్రితం మూత పడిందని కార్మికుల రోడ్డునుబడ్డారని ప్రస్తుతం ఎన్సీఎల్టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో) పరిధిలో ఉందని అన్నారు. బ్లేడ్లు తయారు చేసే యూనిట్ మొత్తం మాయమైందని అన్నారు. ఈ కంపెనీ కార్మికులకు బకాయిలు కూడా చెల్లించలేదని అన్నారు. ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం చేసిన వారిని వెంటనే పట్టుకుని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ గుంజ శ్రీనివాస్, కార్మికులు దయాకర్, శ్రీనివాస్, సూర్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కవిత, ఐ ఎస్ రావ్, లక్ష్మారెడ్డి, ఈశ్వరరావు, కార్మికులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సన్మానం

**-శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి బ్లాక్ కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను ఖండించాలి

**- 23న జరిగే రాష్ట్రవ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలి**

**-మాన్యపు భుజేందర్ ఆల్ ఇండియా కిసాన్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు**



**పాలకుర్తి,ప్రజాజ్వాల:**
నరేగా నిధుల్లో కేంద్రం వాటా తగ్గించి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కుల మతాలతో రాజకీయం చేస్తూ రాముడి పేరు వచ్చేలా పేరు పెట్టి పేదల పొట్ట కొట్టడం దుర్మార్గం. పల్లెల్లో వలసలను నివారించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించాలని కమ్యూనిస్టులు పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పై ఉన్న కోపాన్ని పేద రైతు కూలీలపై చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నరేగాపై తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 23న రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో రైతు కూలీలు ఉపాధి హామీ కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని శనివారం ఆల్ ఇండియా కిసాన్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాన్యపు భుజేందర్ పిలుపునిచ్చారు.




# జనవరి 11 నుంచి టీవీలకు అతుక్కుపోండి.. టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మామూలుగా ఉండదు

భారత క్రికెట్ జట్టుకు 2025 అద్భుతంగా గడిచింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో పాకిస్థాన్‌ను ఓడించి ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. వన్డేల్లో, టీ20ల్లో సౌతాఫ్రికా పై ఘనవిజయాలు సాధించి ఈ ఏడాదిని ఘనంగా ముగించింది.

భారత క్రికెట్ జట్టుకు 2025 అద్భుతంగా గడిచింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో పాకిస్థాన్‌ను ఓడించి ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. వన్డేల్లో, టీ20ల్లో సౌతాఫ్రికా పై ఘనవిజయాలు సాధించి ఈ ఏడాదిని ఘనంగా ముగించింది. ఇప్పుడు క్రికెట్ అభిమానుల కళ్లన్నీ వచ్చే ఏడాది జరగనున్న మ్యాచ్‌లపైనే ఉన్నాయి. 2026 ప్రారంభంలోనే టీమిండియాకు అసలైన సవాల్ ఎదురుకానుంది.వచ్చే ఏడాది అంటే 2026 జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో భాగంగా ఇరు జట్లు 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026 కి ముందు టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ఈ సిరీస్ ముగిసిన వెంటనే మన ఆటగాళ్లు నేరుగా వరల్డ్ కప్ బరిలోకి దిగుతారు.సొంత గడ్డపై జరుగుతున్న ఈ సిరీస్‌లో కివీస్‌ను చిత్తు చేసి, అదే జోరుతో ప్రపంచకప్‌లోకి అడుగుపెట్టాలని సూర్య సేన భావిస్తోంది. వైజాగ్ వేదికగా జరగనున్న నాలుగో టీ20 కోసం తెలుగు అభిమానులు ఇప్పటికే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# హిస్టరీ రిపీట్ అవుతుందా? వరుసగా రెండోసారి కప్పు గెలిచే ఏకైక జట్టుగా భారత్ రికార్డు సృష్టిస్తుందా?




టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు ప్రకటనతో క్రికెట్ ఫీవర్ అప్పుడే మొదలైపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు ప్రకటనతో క్రికెట్ ఫీవర్ అప్పుడే మొదలైపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత ఏడాది (2024) ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీని ముద్దాడిన భారత్, ఈసారి సొంత గడ్డపై కప్పును నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. ఇప్పటివరకు టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు విజేతగా నిలవలేదు. మరి సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ ఆ రికార్డును తిరగరాస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ప్రపంచకప్ చరిత్రను ఒకసారి గమనిస్తే.. భారత్ ఇప్పటివరకు రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచింది. ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్లతో కలిసి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన అతికొద్ది జట్ల జాబితాలో భారత్ ఒకటి. 2007లో ధోనీ సారథ్యంలో తొలి కప్పును గెలిచిన టీమ్ ఇండియా, ఆ తర్వాత 2014లో రన్నరప్‌గా, 2016, 2022లో సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది. గత 9 ఎడిషన్లలో పాల్గొన్న భారత్, అత్యంత విజయవంతమైన జట్టుగా గుర్తింపు పొందింది.గణాంకాల పరంగా చూస్తే టీమిండియా రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. ఇప్పటివరకు ఆడిన 52 మ్యాచ్‌లలో భారత్ 36 సార్లు విజయం సాధించగా, కేవలం 15 సార్లు మాత్రమే ఓటమిని చవిచూసింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ముఖ్యంగా పాకిస్థాన్‌పై భారత్‌కు తిరుగులేని రికార్డు ఉంది. ఆ జట్టును ఇప్పటివరకు 7 సార్లు ఓడించింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి దిగ్గజ జట్లపై కూడా భారత్ పైచేయి సాధించింది. అయితే శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు మాత్రం వరల్డ్ కప్ వేదికలపై భారత్‌కు గట్టి సవాలుగా నిలుస్తూ వస్తున్నాయి.ఈసారి జరగబోయే 2026 ప్రపంచకప్ ఒక కొత్త శకానికి నాంది పలకనుంది. గత 18 ఏళ్లలో తొలిసారిగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండా భారత్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగుతోంది. టీ20 వరల్డ్ కప్ ప్రారంభమైనప్పటి నుంచి (2007) అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడు రోహిత్ శర్మ. ఇప్పుడు ఆ బాధ్యతను యువ రక్తం భుజానికెత్తుకోనుంది. అనుభవం లేకపోయినా, దూకుడున్న కుర్రాళ్లతో భారత్ హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తోంది.





# 9 బంతుల్లోనే 50 రన్స్..వీళ్లు మనుషులా లేక రన్ మిషన్లా? టీ20 చరిత్రలో టాప్ రికార్డులు ఇవే

క్రికెట్ అంటేనే ఒకప్పుడు నిదానంగా ఆడే ఆట.. కానీ టీ20లు వచ్చాక సీన్ మొత్తం మారిపోయింది. ఇప్పుడు బ్యాటర్లు క్రీజులోకి వస్తున్నారంటే బంతిని బౌండరీ అవతల పడేయడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. కేవలం పది నిమిషాల్లోనే హాఫ్ సెంచరీలు బాదేస్తూ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తున్నారు. క్రికెట్ అంటేనే ఒకప్పుడు నిదానంగా ఆడే ఆట.. కానీ టీ20లు వచ్చాక సీన్ మొత్తం మారిపోయింది. ఇప్పుడు బ్యాటర్లు క్రీజులోకి వస్తున్నారంటే బంతిని బౌండరీ అవతల పడేయడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. కేవలం పది నిమిషాల్లోనే హాఫ్ సెంచరీలు బాదేస్తూ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తున్నారు. 2005లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య తొలి టీ20 మ్యాచ్ జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతో మంది వీరులు తమ మెరుపు బ్యాటింగ్‌తో రికార్డులు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల వివరాలు ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన టీ20 హాఫ్ సెంచరీ రికార్డు నేపాల్ ఆటగాడు దీపేంద్ర సింగ్ ఐరీ పేరిట ఉంది. 2023 ఆసియా క్రీడల్లో మంగోలియాపై అతను కేవలం 9 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. అయితే, ఆ మ్యాచ్ జరిగిన గ్రౌండ్ చిన్నదిగా ఉండటం, ప్రత్యర్థి జట్టు బలహీనంగా ఉండటంతో దీనిపై కొంత చర్చ జరిగినప్పటికీ, రికార్డు పుస్తకాల్లో మాత్రం అతనే నంబర్ వన్. ఆ తర్వాత స్థానంలో భారత దిగ్గజం యువరాజ్ సింగ్ ఉన్నాడు. 2007 టీ20 వరల్డ్ కప్‌లో ఇంగ్లాండ్‌పై యువీ కేవలం 12 బంతుల్లో 50 రన్స్ బాదాడు.

ఆ మ్యాచ్‌లో ఒకే ఓవర్లో 6 సిక్సర్లు కొట్టి యువరాజ్ సృష్టించిన సంచలనం చరిత్రలో నిలిచిపోయింది.వెస్టిండీస్ యూనివర్స్ బాస్ క్రిస్ గేల్, ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్ హజ్రతుల్లా జజాయ్ కూడా కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. ఇక టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా ఈ రేసులో దూసుకుపోతున్నాడు. తాజాగా 2025 డిసెంబర్ 19న దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ కేవలం 16 బంతుల్లోనే 50 పరుగులు చేసి తన పవర్ ఏంటో చూపించాడు. ఐపీఎల్ విషయానికొస్తే యశస్వి జైస్వాల్ (13 బంతులు), కేఎల్ రాహుల్ (14 బంతులు) తమ బ్యాట్లకు పనిచెప్పి ఫాస్టెస్ట్ 50ల జాబితాలో చేరారు. కేవలం టీ20లే కాదు, ఇతర ఫార్మాట్లలో కూడా మెరుపు వీరులు ఉన్నారు. వన్డేల్లో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ కేవలం 31 బంతుల్లోనే సెంచరీ బాది ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. టెస్టుల్లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ 54 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. టీ20 ఇంటర్నేషనల్స్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును డేవిడ్ మిల్లర్, రోహిత్ శర్మ (35 బంతులు) పంచుకుంటున్నారు. మొత్తానికి క్రికెట్ ఇప్పుడు కండబలం, మెరుపు వేగంతో కూడిన ఆటగా మారిపోయింది.

# హిస్టరీలోనే బిగ్గెస్ట్ షాక్..వైస్ కెప్టెన్‌నే వెళ్లగొట్టిన సెలెక్టర్లు..

## టీ20 వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో బీసీసీఐ 5 భారీ నిర్ణయాలు




బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా శనివారం మధ్యాహ్నం టీ20 ప్రపంచకప్ 2026 కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. ఈ సెలక్షన్లో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకుంది. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా శనివారం మధ్యాహ్నం టీ20 ప్రపంచకప్ 2026 కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. ఈ సెలక్షన్లో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఐదు అంశాలు ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారాయి. అవి ఏంటంటే ఈ సెలక్షన్ లో అందరినీ షాక్‌కు గురిచేసిన విషయం శుభ్‌మన్ గిల్ తొలగింపు. గత కొన్ని సిరీస్‌లుగా టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్‌ను ఈసారి ప్రపంచకప్ జట్టు నుంచి పూర్తిగా తప్పించారు. టీ20 ఫార్మాట్‌లో అతను వరుసగా ఫెయిల్ అవుతుండటం, నెమ్మదిగా ఆడటం వల్లే సెలెక్టర్లు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. వైస్ కెప్టెన్ హోదాలో ఉండి కూడా జట్టులో చోటు కోల్పోవడం గిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ. గిల్ జట్టు నుంచి తప్పుకోవడంతో, ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను మళ్ళీ వైస్ కెప్టెన్ పదవి వరించింది. గతంలోనూ ఈ బాధ్యతలు నిర్వహించిన అక్షర్, జట్టులో సీనియర్ ప్లేయర్‌గా ఎదిగాడు. దక్షిణాఫ్రికా సిరీస్ చివర్లో అనారోగ్యం వల్ల అతను దూరమైనప్పటికీ, ప్రపంచకప్ సమయానికి పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి వస్తాడని బీసీసీఐ నమ్మకం వ్యక్తం చేసింది. చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్న ఇషాన్ కిషన్ అనూహ్యంగా ప్రపంచకప్ జట్టులోకి దూసుకొచ్చాడు. గత ఆసియా కప్‌లో ఆడిన జితేశ్ శర్మను పక్కన పెట్టి, లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్, వికెట్ కీపర్ అయిన ఇషాన్‌కు సెలెక్టర్లు ఓటేశారు. టాప్ ఆర్డర్‌లో ఇషాన్ ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు అవసరమని సెలెక్టర్లు భావించారు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో చోటు దక్కక నిరాశ చెందిన రింకూ సింగ్ అభిమానులకు ఇది తీపి కబురు. మ్యాచ్‌లను ఫినిష్ చేయడంలో దిట్ట అయిన రింకూను ప్రపంచకప్ ప్రధాన జట్టులోకి తీసుకున్నారు. జితేశ్ శర్మ స్థానంలో ఒక పక్కా ఫినిషర్ కావాలని భావించిన మేనేజ్‌మెంట్, రింకూ సింగ్ వైపే మొగ్గు చూపింది. మిడిల్ ఆర్డర్‌లో రింకూ పవర్ హిట్టింగ్ టీమిండియాకు కొండంత బలం.జట్టు కూర్పు సరిగ్గా ఉండాలనే కారణంతో జితేశ్ శర్మను తప్పించారు. ప్రస్తుతం టీమిండియాలో మొదటి వికెట్ కీపర్‌గా సంజూ శామ్సన్ ఉన్నాడు. ఒకవేళ సంజూకి గాయమైనా లేదా ఫామ్ కోల్పోయినా.. అతని స్థానంలో ఓపెనింగ్ చేస్తూ కీపింగ్ చేయగలిగే ఇషాన్ కిషన్ అందుబాటులో ఉంటాడని సెలెక్టర్లు ప్లాన్ చేశారు. జితేశ్ మిడిల్ ఆర్డర్ కీపర్ కావడంతో, జట్టు బ్యాలెన్స్ కోసం అతనిపై వేటు వేయాల్సి వచ్చింది.

# వరల్డ్ కప్ కౌంట్‌డౌన్ స్టార్ట్.. అగార్కర్ మార్క్ సెలక్షన్.. అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్




ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది.వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది.2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు.ప్రపంచకప్ కోసం ప్రకటించిన భారత జట్టు : సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివం దూబె, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.

# టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్ ఫైనల్ నేడే.. ఈ 5 కీలక అంశాలపైనే అందరి చూపు




టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ కోసం భారత్ తన 15 మంది సభ్యుల తుది జట్టును నేడు ప్రకటించనుంది. మధ్యాహ్నం 1:30 గంటలకు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఎవరెవరు జట్టులో ఉన్నారో తేల్చేయనున్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ కోసం భారత్ తన 15 మంది సభ్యుల తుది జట్టును నేడు ప్రకటించనుంది. మధ్యాహ్నం 1:30 గంటలకు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఎవరెవరు జట్టులో ఉన్నారో తేల్చేయనున్నారు. నలుగురు బ్యాటర్లు, ఇద్దరు వికెట్ కీపర్లు, నలుగురు ఆల్ రౌండర్లు, ఐదుగురు బౌలర్ల ఫార్ములాతో టీమిండియా బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే ఈ సెలక్షన్లో ప్రధానంగా ఐదు అంశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.టీ20 ప్రపంచకప్ 2026 వేట మొదలైంది! ఫిబ్రవరి 7 నుంచి జరగనున్న ఈ మహా సంగ్రామం కోసం భారత్ తన 15 మంది వీరులను నేడు (డిసెంబర్ 20) ప్రకటించనుంది. మధ్యాహ్నం 1:30 గంటలకు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ వివరాలు వెల్లడిస్తారు. అయితే ఈ ప్రకటనకు ముందు సెలెక్టర్ల మెదడును తొలిచేస్తున్న ఆ ఐదు ప్రధాన ప్రశ్నలు ఏంటో ఇప్పుడు చూద్దాం: టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం క్లిష్ట సమయంలో ఉన్నాడు. గడిచిన ఏడాది కాలంగా సూర్య బ్యాట్ ఆశించిన స్థాయిలో మెరవడం లేదు. కానీ జట్టుకు నాయకుడు కావడం వల్ల అతను జట్టులో కొనసాగుతున్నాడు. 35 ఏళ్ల సూర్యకు కెప్టెన్‌గా ఇదే చివరి మేజర్ టోర్నీ అయ్యే ఛాన్స్ ఉంది. మరి సెలెక్టర్లు సూర్య ప్రస్తుత ఫామ్‌ను చూసి టెన్షన్ పడతారా? లేక అతని అనుభవం మీద నమ్మకంతో ముందుకెళ్తారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. శుభ్‌మన్ గిల్ ఆడే శైలి టీ20లకు సరిపోతుందా? అన్నది ఇప్పుడు పెద్ద చర్చ. గత 18 ఇన్నింగ్స్‌లలో గిల్ స్ట్రైక్ రేట్, సగటు అంత ఆశాజనకంగా లేదు. గిల్ ఇన్నింగ్స్ ప్రారంభంలో ఎక్కువ బంతులు వృధా చేస్తున్నాడనే విమర్శ ఉంది. మరోవైపు యశస్వి జైస్వాల్ తొలి బంతి నుంచే విరుచుకుపడతాడు. అయితే గిల్‌ను వైస్ కెప్టెన్ చేయాలనే ఆలోచనలో సెలెక్టర్లు ఉంటే, జైస్వాల్‌ను కేవలం స్టాండ్‌బై ప్లేయర్‌గా పరిమితం చేసే ప్రమాదం ఉంది. కేరళ స్టార్ సంజూ శామ్సన్ పరిస్థితి ఉంటే ఊరు.. లేకపోతే అడవి అన్నట్లుగా ఉంది. ప్రస్తుతం జట్టులో జితేష్ శర్మ మెయిన్ వికెట్ కీపర్‌గా రేసులో ఉన్నాడు. గిల్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా స్థిరపడితే సంజూ శామ్సన్‌ను రిజర్వ్ ఓపెనర్‌గా ఉంచుతారా? లేక మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా తీసుకుంటారా? అన్నది తేలాల్సి ఉంది. ఏదేమైనా సంజూను తుది జట్టులో చూడాలని కోట్లాది మంది ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. టీమ్ ఇండియాకు నమ్మదగ్గ ఫినిషర్ రింకు సింగ్. కానీ కోచ్ గౌతమ్ గంభీర్ ఫిలాసఫీ కొంచెం భిన్నంగా ఉంది. జట్టులో ఎంత ఎక్కువ మంది ఆల్ రౌండర్లు ఉంటే అంత బలమని గంభీర్ నమ్ముతాడు. అందుకే బ్యాటింగ్ చేయగల వాషింగ్టన్ సుందర్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోంది. రికార్డుల పరంగా రింకు సింగ్ టాప్‌లో ఉన్నా, బౌలింగ్ ఆప్షన్ కోసం వాషింగ్టన్‌ను తీసుకుంటే రింకుకు మొండిచేయి తప్పకపోవచ్చు. సెలెక్టర్లు ఈసారి 4-2-4-5 ఫార్ములాను అనుసరించబోతున్నారని సమాచారం. అంటే నలుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు కీపర్లు, నలుగురు ఆల్ రౌండర్లు మరియు ఐదుగురు బౌలర్లు. ఈ కాంబినేషన్‌లో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ వంటి ఆల్ రౌండర్ల పాత్ర కీలకం కానుంది. హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి కాబట్టి స్పిన్నర్లకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో చూడాలి.భారత సంభావ్య జట్టు : సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (కీపర్), అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శామ్సన్ (కీపర్), వాషింగ్టన్ సుందర్.

# బిజినెస్

## అలుపెరగని బుల్.. 20 వేల మార్కుకు చేరువలో నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీల జోరు కొనసాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లోనూ బుల్ పరుగు కొనసాగింది.ఉదయం గరిష్ఠాల వద్ద సూచీలకు నష్టాలు ఎదురైనా.. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పరుగులు పెట్టాయి. బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ షేర్లలో కొనుగోళ్లు ఊతమిచ్చాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 20 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. సెన్సెక్స్ సైతం మరోసారి కొత్త గరిష్ఠాలను నమోదు చేసింది.ఉదయం 67,074 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ మధ్యాహ్నం 12 గంటల వరకు ఫ్లాట్‌గానే కదలాడింది. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే 67,619.17 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 474.46 పాయింట్ల లాభంతో 67,571.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 19,991.85 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 146.00 పాయింట్ల లాభంతో 19,979.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 81.99గా ముగిసింది.సెన్సెక్స్‌లో ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు రాణించాయి. ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫిన్ సర్వ్, ఎల్‌అండ్‌టీ షేర్లు స్వల్ప నష్టాలు చవిచూశాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంక్, ఫార్మా రంగాల షేర్లు రాణించగా.. ఐటీ, పవర్ సూచీలు నష్టాలు చవిచూశాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి విభజించిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరుకు స్థిర విలువను రూ.261.85గా నిర్ణయించారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రీ-ఓపెన్ సెషన్‌లో దీని విలువను లెక్కగట్టారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ క్రితం రోజు ముగింపు విలువ.. ప్రత్యేక సెషన్‌లో వచ్చిన విలువ మధ్య వ్యత్యాసాన్ని ఈ స్థిర విలువగా నిర్ధారించారు. రిలయన్స్ షేరు ప్రీ ట్రేడింగ్‌ను ముగించుకొని ఉదయం 10 గంటలకు రూ.2,580 వద్ద మార్కెట్లోకి మళ్లీ అడుగుపెట్టింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో 1.67% లాభంతో రూ.2,623.00గా ముగిసింది. జియో ఫైనాన్షియల్ షేరు వచ్చే 2-3 నెలల్లో నమోదయ్యే అవకాశం ఉంది.

## తోటి ఉద్యోగులను భయపెట్టేందుకు పనిచేసే వ్యక్తిపై వేటు!



ఉద్యోగులు సరిగా పనిచేస్తేనే ఏ కంపెనీ అయినా రాణిస్తుంది. అందుకే ఏ కంపెనీ అయినా తమ ఉద్యోగుల పనితీరుపై ఓ కన్నేసి ఉంచుతుంది.పనితీరు మార్చుకోకుంటే హెచ్చరిస్తుంది. అప్పటికీ తీరులో మార్పు రాకుంటే ఉద్యోగం నుంచి సాగనంపుతుంది. దాదాపు అన్ని సంస్థల్లోనూ ఇదే జరుగుతుంది. కానీ, ఇక్కడో కంపెనీ మాత్రం అందుకు విరుద్ధంగా.. బాగా పనిచేసే వ్యక్తిపైనే వేటు వేసింది! అవసరమైతే తాము ఎవర్నైనా తొలగిస్తామన్న సందేశం పంపించడానికే ఇలా చేసిందట!! ఈ విషయాన్ని రెడిట్ యూజర్ పోస్ట్ చేయడంతో వెలుగులోకి వచ్చింది.ప్రశ్నించేతత్వాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేని ఓ సంస్థలో పనిచేసే ఓ వ్యక్తి తాజాగా రెడిట్‌లో ఓ పోస్ట్ పెట్టాడు. తన పోస్ట్‌లో సంస్థలో పని పరిస్థితులను కళ్లకుకట్టాడు. తమ కంపెనీలో పైస్థాయి ఉద్యోగులు.. కింది స్థాయి ఉద్యోగుల నుంచి కమీషన్ తీసుకుంటారని అందులో పేర్కొన్నాడు. కాంట్రాక్ట్ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోరని తెలిపాడు. ఒకవేళ 5 నిమిషాలు కంటే ఎక్కువ సమయం బాత్‌రూమ్‌లో గడిపితే ప్రశ్నిస్తారని, 'నచ్చకపోతే వెళ్లిపోండి' అని హెచ్చరిస్తుంటారని పేర్కొన్నాడు. అలాగే ఇటీవల తోటి ఉద్యోగిని అన్యాయంగా పంపిచారని తెలిపాడు."ఒక రోజు నన్ను పిలిచి అనుకున్న లక్ష్యాలను సాధించని కారణంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించారు. వాస్తవానికి నా నుంచి కమీషన్ తీసుకోవడానికి చేసిన పని అది. అయితే, ఇవాళ నాతో పాటు పనిచేసే ఓ ఉద్యోగిని ఉన్నపళంగా తొలగించారు. వాస్తవానికి ఆయన బాగానే పనిచేస్తాడు. కానీ ఆయన సేల్స్ ఫిగర్స్ కాస్త తక్కువగా ఉన్నాయి. అంచనాలను అందుకోలేదని వారు చెప్పారు. కానీ వాస్తవం వేరు. కమీషన్ తీసుకున్నారనో, కాంట్రాక్ట్ నిబంధనలు ఉల్లంఘించారనో ఇక మీదట ఎవరైనా ప్రశ్నిస్తే వారికీ ఇదే గతి పడుతుందని చెప్పకనే చెప్పారు. మా డైరెక్ట్ మేనేజర్ ఇదే విషయాన్ని మాతో చెప్పారు' అని సదరు ఉద్యోగి తెలిపారు.అయితే, ఈ ఘటన ఎప్పుడు జరిగిందీ ఎక్కడ జరిగిందీ ...తదితర పూర్తి వివరాలు తెలియనప్పటికీ.. పలువురు యూజర్లు మాత్రం ఈ పోస్ట్‌పై స్పందించారు. సంస్థ వ్యవహరిస్తున్న తీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగుల పట్ల ఇలా వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు. 'ఒకర్ని తొలగించడం ద్వారా మరింత మంది నోరు నొక్కడమే కాకుండా.. వారి నుంచి మరింత కమీషన్ దోచుకునే ఎత్తుగడ' అంటూ మరో యూజర్ కామెంట్ చేశాడు.

## ఏఐ బరిలో యాపిల్.. చాట్‌జీపీటీకి పోటీ యాపిల్‌జీపీటీ!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై మరో టెక్ దిగ్గజం దృష్టిపెట్టింది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా వంటి సంస్థలు ఏఐ విషయంలో ముందడుగు వేయగా..తాజాగా యాపిల్ సైతం సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై దృష్టి సారించింది. చాట్‌జీపీటీ, గూగుల్ బార్డ్ తరహాలో ఏఐ చాట్‌బాట్‌ను యాపిల్ సిద్ధం చేస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ తెలిపింది. ఏఐపై యాపిల్ పనిచేస్తోందన్న వార్తల నేపథ్యంలో యాపిల్ షేర్లు 2 శాతం మేర పెరగ్గా.. మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ షేర్లు ఒక శాతం మేర క్షీణించాయి. అనే లాంగ్వేజ్ మోడల్‌తో చాట్‌జీపీటీ తరహాలో చాట్‌బాట్‌ను యాపిల్ ఇంజినీర్లు పరీక్షిస్తున్నట్లు తెలిసింది. అంతర్గతంగా దీనికి 'యాపిల్ జీపీటీ'గా నామకరణం చేశారు. ఇందుకోసం పలు బృందాలు పనిచేస్తున్నట్లు తెలిసింది. యాపిల్ అభివృద్ధి చేస్తున్న ఈ వర్చువల్ అసిస్టెంట్ చాట్‌జీపీటీ, బార్డ్ తరహాలోనే టెక్స్ట్‌కు ఆన్సర్ ఇస్తుంది. ప్రస్తుతానికి అంతర్గతంగా ప్రొడక్ట్ ప్రోటోటైపింగ్ కోసం దీన్ని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అయితే, దీనిపై యాపిల్ అధికారికంగా స్పందించలేదు.ఏఐ గురించి పెద్దఎత్తున బజ్ క్రియేట్ అవ్వడంతోనే అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఈ విషయంలో కీలక ముందడుగు వేశాయి. యాపిల్ మాత్రం ఏఐ గురించి కనీసం ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే, యాపిల్ ఇప్పటికే యాపిల్ ఫొటోస్, డివైజ్ టెక్స్టింగ్, ఇటీవల తీసుకొచ్చిన మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్ 'విజన్ ప్రో' విషయంలో ఏఐని వినియోగిస్తూ వస్తోంది. వాయిస్ అసిస్టెంట్ 'సిరి' కూడా ఈ కోవకు చెందినదే. అయితే, మిగిలిన కంపెనీలతో పోలిస్తే కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో యాపిల్ వెనకబడి ఉందన్న విశ్లేషణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో యాపిల్ సైతం ఏఐపై పనిచేస్తోందన్న విషయం బయటకు వచ్చింది. వచ్చే ఏడాది దీనిపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఓట్స్ మంచివే.. కానీ వీళ్లు ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు..!

ఆరోగ్య కరమైన ఓట్స్ కూడా కొంతమందికి హానికరం అని మీరు ఎప్పుడైనా అనుకున్నారా..? అవును ఓట్స్ అందరికీ ప్రయోజనకరంగా ఉండవు. ఎందుకంటే ఓట్స్ తినడం కొన్ని శారీరక సమస్యలు ఉన్నవారికి అనారోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఓట్స్ ఎవరికి హానికరమో ఇక్కడ తెలుసుకుందాం. హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ విషయానికి వస్తే మొదట గుర్తుకు వచ్చే పేరు ఓట్స్. జిమ్‌కి వెళ్ళేవారి నుండి డైటింగ్ చేస్తున్న వారి వరకు అందరూ దీనిని నిస్సంకోచంగా తింటారు. అందుకే ఓట్స్‌ని ఆరోగ్య నిధి అంటారు. ఇది బరువు తగ్గడానికి, గుండెను బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. అందుకే ఇటీవలి కాలంలో చాలా మంది బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తినడానికి ఇష్టపడుతున్నారు.. ఓట్స్ ను పాలతో కలిపి తినడం చాలా ఆరోగ్యకరమైన అల్పాహారంగా చెబుతారు.. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఓట్స్ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కానీ, ఆరోగ్య కరమైన ఓట్స్ కూడా కొంతమందికి హానికరం అని మీరు ఎప్పుడైనా అనుకున్నారా..? అవును ఓట్స్ అందరికీ ప్రయోజనకరంగా ఉండవు. ఎందుకంటే ఓట్స్ తినడం కొన్ని శారీరక సమస్యలు ఉన్నవారికి అనారోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ఎవరికి హానికరమో ఇక్కడ తెలుసుకుందాం. ఓట్స్ తినడం వల్ల కలిగే నష్టాలు:ఓట్స్‌లో గ్లూటెన్ ఉండదు. అయితే, వాటిని తయారు చేయడానికి వాటిని ప్రాసెస్ చేస్తారు. అనేక ఇతర ధాన్యాలను కూడా ప్రాసెస్ చేస్తారు. ఇది క్రాస్-



కాలుష్యం ప్రమాదాన్ని కలిగిస్తుంది. సెలియాక్ వ్యాధి ఉన్నవారికి రోగనిరోధక ప్రతిచర్య ఉండవచ్చు. గ్లూటెన్ చాలా తక్కువ పరిమాణంలో కూడా వారికి హాని కలిగిస్తుంది. పోషకాలు సరిగ్గా గ్రహించబడవు. అటువంటి పరిస్థితిలో కడుపు నొప్పితో పాటు అనేక ఇతర ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉంటుంది. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

## వెల్లుల్లిని తేనెలో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఖరీదైన మాత్రలు అవసరం లేదు. ఇంట్లో లభించే సహజ పదార్థాలను ఉపయోగించడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అలాంటి అద్భుతమైన ఔషధం వెల్లుల్లి, తేనె మిశ్రమం. ఈ మిశ్రమం ఎందుకు మంచిది? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఇటీవలి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన మాత్రలు వేసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. కానీ, వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి మీరు ఆయుర్వేద సలహాలను సరిగ్గా పాటిస్తే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే.. వెల్లుల్లి, తేనె మిశ్రమం ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? ఈ మిశ్రమం ఎందుకు మంచిది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. వెల్లుల్లి, తేనె రెండింటిలోనూ యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ ఉదయం వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా జలుబు, గొంతు నొప్పి, తరచుగా వచ్చే జ్వరాలు వంటి సమస్యలు దూరమవుతాయి.జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది:వెల్లుల్లి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. తేనెలో ఉండే మంచి బ్యాక్టీరియా కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే, సైనస్ సమస్యలను కూడా తగ్గిస్తుంది. దీనితో పాటు, తేనె గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.గుండె ఆరోగ్యానికి మంచిది:వెల్లుల్లి గుండెకు చాలా మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇది రక్తాన్ని పలుచబరిచి రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.శక్తిని అందిస్తుంది: తేనె తక్షణ శక్తిని ఇస్తుంది. వెల్లుల్లి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడంలో సహాయపడుతుంది. ఈ రెండింటిలోనూ ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. అవి వృద్ధాప్య ప్రక్రియను కూడా నెమ్మదిస్తాయి. గోరువెచ్చని నీటితో కలిపి తీసుకుంటే, ఇది జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.ఎలా తినాలి? తాజా వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి శుభ్రం చేసి, శుభ్రమైన గాజు కూజాలో ఉంచండి. వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా మునిగిపోయేలా వాటిపై తగినంత తేనె పోయాలి.



## నువ్వులతో నమ్మలేని లాభాలు..!

నువ్వులు సాధారణంగా అందరి ఇళ్లలో కనిపిస్తాయి. నువ్వులను వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. నువ్వుల నూనె వంట నుండి పూజ వరకు ప్రతిదానిలోనూ ఉపయోగిస్తారు. ఈ నువ్వులు రెండు రకాలు, తెలుపు- నలుపు. నువ్వులను కాల్షియం మూలంగా పరిగణిస్తారు. నువ్వులు పాలలో కంటే రెండు రెట్లు అధిక కాల్షియం కలిగి ఉంటాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. దీనితో పాటు, నువ్వుల గింజలు ప్రోటీన్, ఇనుము, ఖనిజాలను కూడా కలిగి ఉంటాయి. నువ్వులను ఏ సీజన్‌లోనైనా తినొచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో వాటిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. శీతాకాలంలో నువ్వులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి..? వాటిని తినడానికి సరైన సమయం ఏది ఇప్పుడు తెలుసుకుందాం.. నువ్వులలో పీచు పదార్థం ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను అందిస్తుంది. పేగు పనితీరుకు మద్దతు ఇస్తుంది. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వుల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు లిగ్నన్స్, ఫైటోస్టెరోల్స్ వంటి మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వుల గింజల్లో ఉండే మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి గుండె పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండి ఆరోగ్యకరమైన కొవ్వులను ప్రోటీన్ అధికంగా ఉండే నువ్వులు అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి చక్కెర పెరుగుదలను తగ్గిస్తాయి.విటమిన్ ఇ, ముఖ్యమైన ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని, జుట్టుకు పోషణ ఇస్తాయి. వాటిని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి. నువ్వుల గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు మహిళల్లో రుతుక్రమం ఆగిపోయిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడవచ్చు. హార్మోన్ల సమతుల్యతను ఇది కాపాడుతు ంది. థైరా యిడ్ పనితీరుకు సెలీనియం, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల నువ్వులు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి, మొత్తం థైరాయిడ్ ఆరోగ్యానికి సహాయపడతాయి.నువ్వుల్లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నువ్వుల్లో ఐరన్, రాగి, విటమిన్ బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. నువ్వుల గింజల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి.



# సంక్రాంతి 2026 వార్.. సిక్స్ కొట్టేది ఎవరు?

ప్రతి సంక్రాంతికి టాలీవుడ్‌లో క్రేజీ సినిమాలు పోటీపడటం సర్వసాధారణం. అయితే ఒక్కేసారి ఈ ఫెస్టివల్‌కు రెండు నుంచి మూడు సినిమాలు మాత్రమే బరిలో నిలిచేవి. ప్రతి సంక్రాంతికి టాలీవుడ్‌లో క్రేజీ సినిమాలు పోటీపడటం సర్వసాధారణం. అయితే ఒక్కేసారి ఈ ఫెస్టివల్‌కు రెండు నుంచి మూడు సినిమాలు మాత్రమే బరిలో నిలిచేవి. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా ఐదు క్రేజీ సినిమాలు పోటీపడుతున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారుతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్‌కూడా ఉంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడితో కలిసి తన మార్కు ఫ్యామిలీ అంశాలతో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా చేసిన మూవీ మన శంకరవరప్రసాద్ గారు 2025 సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం మూవీతో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న అనిల్ రావిపూడి మరోసారి సంక్రాంతి బరిలోకి చిరుతో దిగుతున్నాడు. దీంతో ఈ సినిమాపై ఫ్యామిలీ ఆడియన్స్‌లో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక దీనికి రెండు రోజుల ముందు సంక్రాంతి సందడిని మొదలు పెడుతూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మూవీ ది రాజా సాద్ రాబోతోంది. మరి ఓటీటీ సంగతేంటి? ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చేస్తున్న కామెడీ హారర్ మూవీ ఇది. పీపుల్ మీడియా బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ అ్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మారుతికిది తొలి పాన్ ఇండియా స్టార్ మూవీ కావడంతో ఈందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. ఇక వీటితో పాటు మాస్ మహారాజా తొలి సారి తన పంథాకు పూర్తి భిన్నంగా చేస్తున్న ఫ్యామిలీ డ్రామా మూవీ భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాడబోతోంది. కిషోర్ తిరుమల కొంత విరామం తరువాత చేస్తున్న సినిమా ఇది. అషికా రంగనాథ్, డిపుల్ హయాతీ హీరోయిన్‌లు నటించిన ఈ మూవీపై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. వీరితో సంక్రాంతి బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు యంగ్ హీరోలు నవీన్ పొలిశెట్టి, శర్వానంద్ కూడా దిగుతున్నారు. నవీన్ పొలిశెట్టి దాదాపు రెండేళ్ల విరామం తరువాత చేసిన మూవీ అనగనగా ఒక రాజు మీనాక్షి చౌదరి హీరోయిన్. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుండగా, శర్వానంద్ నటిస్తున్న ఫ్యామిలీ డ్రామా నారీ నారీ నడుమ మురారీ కూడా ఇదే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తెలుగు సినిమాలతో పాటు దళపతి విజయ్ తమిళ డబ్బింగ్ మూవీ జననాయకుడు జనవరి 9నే బరిలోకి దిగుతోంది. సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు దిగుతున్నా ఈ రేసులో పైచేయి సాధించేది ఎవరనే చర్చ టాలీవుడ్‌లో మొదలైంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కామెడీ హారర్ థ్రిల్లర్ ది రాజా సాబ్ తో బరిలోకి దిగుతున్నా తన క్రేజ్‌కు తగ్గ స్థాయిలో మాత్రం సందడి చేయలేకపోతోంది. కానీ మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ గారు మాత్రం ఇప్పటికే ప్రేక్షకుల నుంచి అటెన్షన్‌ని గ్రాబ్ చేసి సంక్రాంతి సినిమాల రేస్‌లో ముందంజలో నిలచింది. మొదటి నుంచి ఓ కాన్సెప్ట్ ప్రకారం సినిమాని ప్రమోట్ చేస్తూ వస్తున్న అనిల్ రావిపూడి ఈ మూవీని తనదైన మార్కు పబ్లిసిటీలో సంక్రాంతి రేసులో ముందంజలో ఉండేలా చేయడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే స్పీడు తగ్గిన ది రాజా సాబ్ ని వెనక్కి నెట్టి సంక్రాంతి బరిలో బాక్సాఫీస్ వద్ద సిక్స్ కొట్టేది చిరంజీవే అని స్పష్టమవుతోంది.

# ఎనర్జిటిక్ రామ్ హిట్ కోసం కొత్త ఫార్ములా!



ఎనర్జిటిక్ హీరోగా పేరు తెచ్చుకున్న మెరుపుతీగలాంటి హీరో రామ్. టాలెంట్. అందుకు తగ్గ అన్ని అంశాలు ఉన్నా కానీ ఎందుకో రామ్ రేసులో వెనకబడిపోతున్నాడు. మిగత హీరోలంతా బ్లాక్ బస్టర్లు, పాన్ ఇండియా హిట్‌లని తమ ఖాతాలో వేసుకుంటూ తమ మార్కెట్ పరిథిని పెంచుకుంటుంటే రామ్ మాత్రం ఇంకా స్ట్రగుల్ అవుతూనే ఉన్నాడు. బ్లాక్ బస్టర్లని దక్కించుకునే చరిష్మా, టాలెంట్ ఉన్నా కానీ ఆ స్థాయిలో సినిమాలు చేయలేక రేసులో వెనకడిపోయాడు.కొత్తగా ట్రై చేయాలని రామ్ చేసిన మూవీ ఆంధ్రా కింగ్ తాలూకా. మహేష్ బాబు పి డైరెక్ట్ చేసి ఈ సినిమా నవంబర్ 27న విడుదలైంది. ఉపేంద్ర కీలక పాత్రలో నటించి ఈ మూవీ రామ్‌కు బ్లాక్ బస్టర్ హిట్‌ని అందిస్తుందని అంతా భావించారు. కానీ టాక్ బాగున్నా ఫలితం మాత్రం శూన్యం. దాదాపు రూ.56 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రూ.34 కోట్లు మాత్రమే రాబట్టి తీవ్ర నిరాశకు గురి చేసింది. బడ్జెట్‌లో కేవలం కొంత మేరే రికవరీ కావడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట రామ్.ఏరి కోరి చేసిన ఈ సినిమా నిరాశ పరచడంతో ఆలోచనలో పడిన రామ్ ఇప్పుడు కొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. ఇస్మార్ట్ శంకర్ మూవీతో కెరీర్ బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకున్న రామ్ అప్పటి నుంచి ఆ స్థాయికి మించిన హిట్ కోసం విశ్వప్రయత్నాలే చేస్తున్నాడు కానీ సక్సెస్ కావడం లేదు. దీంతో మాస్ ఫార్ములాని పక్కన పెట్టిన రామ్ ఈ సారి సరికొత్త జానర్ హారర్ థ్రిల్లర్‌ని ఎంచుకున్నాడు. స్క్రిప్ట్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి మరిన్ని మార్పులు చేస్తున్నాడట.బాహుబలి మేకర్స్ ఆర్కా మీడియా బ్యానర్‌పై అత్యంత భారీ స్కేల్‌లో ఈ మూవీని తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా కిషోర్ తిరుమల శిష్యుడు కిషోర్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఫైనల్ స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ మూవీని జనవరి నుంచి పట్టాలెక్కిస్తున్నారు. సరికొత్త జానర్ ట్రై చేస్తున్న రామ్ ఈసినిమాతో ఖచ్చితంగా కమ్ బ్యాక్ అవుతాడని, ఈ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని తన ఖతాలో వేసుకుని ట్రాక్‌లోకి వచ్చేస్తాడని ఫ్యాన్స్ ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి రామ్ హారర్ థ్రిల్లర్‌తో కచ్చితంగా కమ్ బ్యాక్ అవుతాడా? అన్నది వేచి చూడాల్సిందే.



# ప్రేక్షకుల మీద పడితే ఏం లాభం అమ్మడు?



కొత్త కథల్ని, కాన్సెప్ట్ ల్ని ఆస్వాదించడంలో? తెలుగు ఆడియన్స్ ఎంతో మారారు అనడానికి ఎన్నో విజయాల్ని చెప్పొచ్చు. ఒకప్పటిలా మూస సినిమాలు తీస్తే తెలుగు జనాలు చూడటం లేదన్నది వాస్తవం. నాలుగు పాటలు. .ఆరు ఫైట్లు పెట్టి బొమ్మ ఆడించేద్దామంటే? జనాలు పబ్లిక్ గానే ఇవేం సినిమాలని మైక్ ముందుకొచ్చి మరీ చీవాట్లు పెడుతున్నారు. కొత్త కథలు, మేకింగ్ వైపు తెలుగు ప్రేక్షకులు ఆకర్షితులవుతున్నారు. సినిమాను లోతుగా విశ్లేషించే స్థాయికి ఆడియన్స్ ఎదిగారు అన్నది కాదనలేని నిజం. తెలుగు ఆడియన్స్ ఇప్పుడు సినిమాల్లో స్టార్స్ ని చూడటం లేదు. టాలీవుడ్ ట్రెండ్ మారింది:ఇమేజ్ అనే చట్రం దాటొచ్చి సినిమాను ఆస్వాదిస్తున్నారు. సినిమాలో కొత్తగా ఏముందో చూస్తున్నారు. రివ్యూలు, పబ్లిక్ టాక్ లు చూసి జనాలు థియేటర్ కి వస్తున్నారు. కేరళ, తమిళ కాన్సెప్ట్ లకు తెలుగు ఆడియన్స్ ఎంతగానో కనెక్ట్ అవుతున్నారు. వాటిలో పెద్ద పెద్ద స్టార్స్ లేకపోయినా కథా బలమున్న చిత్రంగా ప్రోత్సహిస్తున్నారు. ఇది చాలదా? తెలుగు ఆడియన్స్ ఎంతగా మారారు? అనడానికి. అంతెందుకు 15 ఏళ్ల క్రితం రిలీజ్ అయినఅవతార్ గురించి అప్పుడంత గొప్పగా తెలుగులో మాట్లాడుకోలేదు. కానీ ఇప్పుడు అదే అవతార్‌గురించి ఎంతో గొప్పగా మాట్లాడుతున్నారు.పరదా విషయంలో అనుపమ:15 ఏళ్ల తర్వాత ప్రేక్షకులు...జనరేషన్ మధ్య వచ్చిన వ్యత్యాసమది. అవతార్ 3 గురించి కొంతమంది పాజిటివ్ గా మాట్లాడుతుంటే. మరికొంత మంది నెగిటివ్ గా మాట్లాడుతున్నారు. ఓపెన్ గా ఎవరి అభిప్రాయాన్ని వారు పంచుకున్నారు. ఇదంతా ప్రేక్షకుల్లో వచ్చిన గొప్ప అవేర్ నెస్ గా చెప్పొచ్చు. కానీ ఈ విషయంలో ప్రేక్షకుల్ని అంచనా వేయడంలో మాలీవుడ్ నటి అనుపమా పరమేశ్వరన్ మాత్రం బొక్క బోర్లా పడింది. ఆ మధ్య అమ్మడు నటించిన లేడీ ఓరియేంటెడ్ చిత్రం పరదా రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అనుపమ నటించిన తొలి ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ఇది. ఈ సినిమా అంచనాలు అందుకోలేకపోయింది. ఈ ఫ్లాప్ విషయంలో అనుపమ వాదన ఎంతో భిన్నంగా ఉంది. కమర్శియల్ సినిమాలకు ఉన్న ప్రాధాన్యత కాన్సెప్ట్ సినిమాలకు ప్రేక్షకులు ఇవ్వడం లేదని వ్యాఖ్యా నించింది. ఇమేజ్ ఆధారంగా తెలుగులో సినిమాలు ఆడుతున్నాయని అభిప్రాయపడింది. కానీ అవన్నీ పదేళ్ల క్రితం నాటి వ్యాఖ్యలు అన్నది గమనించలేకపోయింది. పరదా సినిమాకు రివ్యూలు గానీ, పబ్లిక్ టాక్ పాజిటివ్ గా రాలేదు. సగటు ప్రేక్షకుడి నుంచి పెదవి విరుపే కనిపించింది. మరి దీన్ని సినిమా వైఫల్యమంటారా? ప్రేక్షకుల వైఫల్యమంటారా!

# ఆ యంగ్ హీరోతో పాటు తెలుగు హీరో!

కోలీవుడ్ యువ నటుడు ప్రదీప్ రంగనాథ్ టాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయ్యాడో తెలిసిందే. తెలుగు ప్రేక్షకులకు భాషతో, ప్రాంతంతో పనిలేదని కంటెంట్ నచ్చితే ఎలాంటి వారినైనా ఆదరిస్తారు అనడానికి ప్రదీప్ నెటి జనరేష్ యువతకు ఉదాహరణగా నిలిచాడు. ఇప్పటి వరకూ అతడు హీరోగా నటించిన లవ్ టుడే డ్రాగన్ డ్యూడ్ చిత్రాలు మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. మరో సినిమా లవ్ ఇన్సురెన్స్ కంపెనీ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడుతోంది. కొత్త ఏడాదిలో ప్రేక్షకుల ముందుకొస్తుంది. అయితే ఈ సినిమా తర్వాత ప్రదీప్ మళ్లీ కెప్టెన్ కుర్చీ ఎక్కడానికి సిద్దమవుతున్నాడు. ప్రదీప్ లవ్ టుడే తర్వాత ఇతర దర్శకులతోనే సినిమాలు చేసాడు. దర్శకుడిగా పని చేయలేదు. దీంతో వచ్చే ఏడాదిలో మాత్రం దర్శకుడిగా కెప్టెన్ కుర్చీ ఎక్కుతున్నాడు. ఇప్పటికే ఓ సైన్స్-ఫిక్షన్ సినిమా తెరకెక్కిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. గత సినిమా లకు భిన్నంగా ఇది ఉంటుందని వెల్లడించాడు. అందులో ప్రదీప్ ఓ హీరోగా నటించనున్నాడు.

అలాగే స్క్రిప్ట్ డిమాండ్ మేరకు మరో నటుడు అవసరమని తెలిసింది. ఈ నేపథ్యంలో ఆ పాత్రకు తెలుగు నటుడినే తీసుకోవాలనుకుంటున్నాడుట. మరీ కొత్త నటుడు కాకుండా టైర్ 3 రేంజ్ హీరో అయితే బాగుంటుందని భావిస్తున్నాడుట. కథలో రెండు పాత్రలు పోటాపోటీగా ఉంటాయట. ఒకరు ఎక్కువ? మరొకరు తక్కువా? కాకుండా రెండు పాత్రలను బ్యాలెన్స్ గా రాసినట్లు చెబుతున్నారు. మరి ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటారో చూడాలి. ఈ నేపథ్యంలో కొన్ని పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. నిఖిల్, సందీప్ కిషన్ లాంటి నటులైతే పర్ఫెక్ట్ గా యాప్ట్ అవుతారు. వీళ్లు అయితే మార్కెట్ పరంగానూ కలిసొస్తారు.ఎవరా? ఛాన్స్ తీసుకుంటారు: నిఖిల్, తేజ సజ్జాలైతే పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న నటులు కూడా. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోతారు. మరి రంగనాథ్ మైండ్ లో వారున్నారా? అప్రోచ్ అయితే వాళ్లు అంగకరిస్తారా? వాళ్లను మించిన నటుల్ని తీసుకోవాలను కుంటున్నాడా? ఇలా ఎన్నో సందేహాలు లేకపోలేదు. అలాగే ఇదే సినిమాలో హీరోయిన్లు ఎవరు? అన్నది ఆసక్తికరమే. ప్రదీప్ సరసన హీరోయిన్లు అంటే మార్కెట్లో ఓ వైబ్ ఉంటుంది. అతడి ఇమేజ్ కు తగ్గ పర్ఫెక్ట్ నాయికల్ని ఎంచుకుంటాడు. ఇవానా, కదయాదు లోహార్, అనుపమ పరమేశ్వరన్ ఇప్పటికే అతడితో రొమాన్స్ చేసారు. కాబట్టి కొత్త భామలవైపు చూసే అవకాశం ఉంది.

# పాజిటివ్ టాక్ కానీ కలెక్షన్స్ నిల్.. మరి ఓటీటీ సంగతేంటి?



కొన్ని సినిమాలు థియేటర్లలో నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా .. కలెక్షన్ల పరంగా నిర్మాతలకు లాభాలు తెచ్చి పెడతాయి. అయితే మరికొన్ని చిత్రాలు మాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా సరే.. సరైన కలెక్షన్లు లేక నిర్మాతలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి చిత్రాలు ఓటీటీలోకి వస్తే అందులో కొన్ని మంచి సక్సెస్ సాధిస్తే.. మరికొన్ని ఆడియన్స్ ను మెప్పించలేక రేటింగ్ లో కూడా వెనకబడిపోతూ ఉంటాయి. ఇదిలా ఉండగా తాజాగా ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు.. అయితే అలాంటి సినిమా ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కి సిద్ధమవుతోంది. మరి ఆ చిత్రం ఏంటో ? ఓటీటీలోకి వస్తే దాని పరిస్థితి ఏంటో ఇప్పుడు చూద్దాం.. అదేదో కాదు ఓ వీరాభిమాని కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆంధ్ర కింగ్ తాలూకా. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర , ప్రముఖ యంగ్ హీరో రామ్ , భాగ్యశ్రీ బోర్సే కథానాయకగా వచ్చిన చిత్రం ఇది. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రావడానికి సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫారం నెట్ ఫ్లిక్స్ వేదికగా క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేటర్లలో పాజిటివ్ టాకీ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు. మరి ఓటీటీలోకి క్రిస్మస్ సందర్భంగా రాబోతున్న ఈ సినిమాకి ఓటీటీ ప్రియులు ఎలాంటి విజయాన్ని అందిస్తారో చూడాలి.ఇక ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా స్టోరీ విషయానికి వస్తే.. “ఇందులో ఒక అగ్ర కథానాయకుడు సూర్య(ఉపేంద్ర ) తన వందవ సినిమా చేస్తుంటాడు. అభిమానులు ఆయనను ఆంధ్రా కింగ్ గా ఆరాధిస్తుంటారు. అయితే ఈ సినిమా ముందుకు కదలాలి అంటే మూడు కోట్లు అవసరం అవుతాయి. ఎంతో మందిని సూర్య సహాయం కోరతాడు. కానీ ఫలితం లభించదు. చివరికి తాను ఉంటున్న ఇల్లు, కార్లను కూడా అమ్మేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా ఈ సంఘర్షణ జరుగుతుండగానే.. ఆయన అకౌంట్ లోకి మూడు కోట్లు జమవుతాయఅ డబ్బు తనకు వీరాభిమాని అయిన సాగర్ అకౌంట్ నుంచి జమ అయినట్లు తేలుతుంది.ఇకపోతే డబ్బులు సంపాదించే క్రమంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తనకు పరిచయం కూడా లేని ఆ అభిమాని డబ్బులు వేయడంతో ఆశ్చర్యానికి గురైన సూర్య.. ఎలాగైనా అభిమానిని కలవాలని బయలుదేరుతాడు. ఈ క్రమంలోనే తూర్పుగోదావరి జిల్లా ఓ లంక గ్రామానికి చెందిన సాగర్ గురించి సూర్యకు ఎలాంటి విషయాలు తెలిసాయి ఆ తర్వాత సాగర్ మహాలక్ష్మి ప్రేమలో ఎలా పడతారు? అసలు ఆమె ఎవరు? తదితర విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.